An Inspirational Autobiography

# పెద్దక్క

మౌనిక సికోటి

# PEDDAKKA

Mounika Sikoti

# PEDDAKKA

Sikoti Mounika
B.Sc.(MPC)
TGSWRDC, Nizamabad.

School of
Emerging Writers

We sincerely thank

Dr. ALAGU VARSHINI

Secretary, TGSWREIS

| | | |
|---|---|---|
| Book Title | : | Peddakka |
| Author | : | Sikoti Mounika |
| Editor | : | Dr. K. Sandhya Deepthi |
| ISBN | : | |
| First Edition | : | 2024 |

Copyright© **Sikoti Mounika**

The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**

Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

The 100 A.M. Project
SCHOOL OF
EMERGING WRITERS
TGSWRDC, Nizamabad
www.schoolofemergingwriters.com
schoolofemergingwriters@gmail.com/ 98495 47239

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

EDITOR:
Ms. K. Saritha
Dr. S. Shireesha

ILLUSTRATIONS BY:
D

# Editor's Acknowledgement

Offering my heartfelt thanks to Sikoti Mounika (MPC), TGSWRDC, Nizamabad for offering her unceasing support in adeptly editing this work. My sincere thanks to Emmadishetty Gowthami, Graphic Designer, Nizamabad for patiently engaging in type setting and designing process and Alluri Krishna Prasad Garu, Paramount Publishers, Hyderabad for offering timely help with the allotment of ISBN's and also bringing out the printed version of the book. I appreciate for helping the short stories improvise her ideas into wonderful sketches in the book. I specially thank Ms. K. Lavanya, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank all my colleagues for extending their support towards all the reading and writing programs at the college.

I thank the following esteemed officials at the Head Office, TSWREIS, Hyderabad for their warm support, effective feedback and direction at every phase of the book publishing process and making the journey smooth for our young and upcoming authors — Chandrakanth Reddy Sir for patiently listening to us and giving their valuable time and inputs which helped us immensely to kickstart the writing activities, Dr. A. Bhanuprasad, for proficiently guiding us in overcoming lags and to speed up the publishing process, Muhammed Hussain Garu, for taking interest and introducing me to one of the best artists, Lingaraju Sir. My cordial thanks to Mr. Varun Sharma for showing earnest enthusiasm towards understanding the intellectual and creative contexts of student community and Dr. Pavani Ayinampudi for continually sharing and reflecting through her own poetic journeys; reinforcing a worthwhile literary engagement. I owe my sincere thanks to Government of Telangana for supporting literary projects as these which remain a cornerstone of scholarly repertoire and exchange.

My deep gratitude goes to Sri.D. Ronald Rose, Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects as we look forward to create an extensive creative expression among students — also for the the smooth execution of 100 A.M. project and supporting School of Emerging Writers at TSWRDC, Nizamabad.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

# పెద్దక్క

ఇంట్లో మొదటపుట్టి అమ్మా నాన్నల బాధ్యతను, తమ్ముళ్ళు, చెల్లెల అవసరాలను తీరుస్తు వారికోసం మాటలు, దెబ్బలు పడుతూ ప్రతి సమస్యని తన భుజాలమీద వేసుకుంటూ వచ్చిన సమస్యలను సంతోషంగా భరిస్తుంది. అలా తను పుట్టింట్లో కష్టాలు పడి, పెళ్ళిచేసుకొని అత్తవారింట్లో కూడా కష్టాలు పడుతుంది, ఏరోజూ తనకంటూ సుఖం లేదు. ఆ పెద్దక్క, తన పిల్లల ద్వారా సుఖాన్ని అనుభవిస్తుందో లేదో ఈ కథ ద్వారా తెలుస్తుంది.

Mounika Sikoti



బట్టు నర్సయ్య – బట్టు పోచమ్మ

నిజామాబాద్ జిల్లా, ఎడపల్లి మండలం, ఏ.ఆర్.పి. క్యాంప్ అనే గ్రామంలో ఇద్దరు దంపతులు ఉండేవారు. వారు బట్టు నర్సయ్య, బట్టు పోచమ్మ. వారికి ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. వారిలో మొదటి కూతురు లక్ష్మి తను చేతబడి చేయడం వలన చనిపోయింది. రెండవ కూతురు రమ (ఇప్పుడు ఆమెనె పెద్దది). మూడవ కూతురు రాజేశ్వరి, నాలుగవ కూతురు ఎల్లవ్వ, ఐదవ కుమారుడు రాజు, ఆరవ కూతురు గంగా, ఎడవ కూతురు సరస్వతి ఆమెని ముద్దుగ "సరు" అని పిలుస్తారు. ఆమె అంటే అందరికి ఇష్టం. చాలా ధైర్యవంతురాలు కూడా. వీరందరు చిన్న గుడిసెలో నివసిస్తుంటారు. వారికి రెండెకరాల భూమి, మూడు ఆవులు, ఇంటి వెనుక ఎల్లమ్మ గుడి ఉండేది. ఇదే వారి ప్రపంచం. ప్రతి మంగళవారం ఆమెని పూజించేవారు. ఆ దేవత వారికి ఎప్పుడు అండగా ఉంటుందని వారి నమ్మకం.

నర్సయ్య ఆయుర్వేద వైద్యులు. వారికి అన్ని ఆయుర్వేద మందులు తెలుసు. ఎవరికి ఏ అనారోగ్యం వచ్చినా వారే ఆ రోగానికి విరుగుడు ఇచ్చేవాడు. పోచమ్మ పొలం పనికి వెళ్తు, భర్తకి సహాయం చేసేది. వారి పెద్ద కూతురు రమ, రెండవ కూతురు రాజేశ్వరి, వీరిద్దరు కూడా వారికి సహాయం చేసేవారు. వారికి చదువు మీద ఆసక్తిలేక ఇంట్లో, పొలం పనికి వెళ్ళేవారు. మిగతా చెల్లెల్లను, తమ్ముడిని బడికి పంపించేవాళ్ళు.

రమ ఇంటికి పెద్దది కాబట్టి, కొంచెం ఇంటి భారం కూడా మోసేది. నాన్నకి ఆయుర్వేదంలో, అమ్మకి పొలంలో, ఇంటి పనుల్లో, ఇలా అన్నింటిలో సహాయం చేస్తూ ఉండేది. రమ, రాజేశ్వరి పనుల్లో తోడుకావటం వల్ల పోచమ్మకి పనిభారం తగ్గేది, అలా పని కూడా ఎక్కువగా చేసేది కాదు. రమ, తన పెద్ద చెల్లె ఉదయాన్నే లేచి ఇంటిపని చేసి, ఆవులను శుభ్రం చేసి, పాలు పితికి చాయి చేసి తమ తల్లిదండ్రులకు ఇచ్చేవారు. చెల్లెల్లకు, తమ్ముడికి పాలు ఇచ్చేవారు. రమకి పాలు, పెరుగు తినడం, తాగడం అంటే చాలా ఇష్టం. తను పాలు పితుకుతూ అలానే పచ్చిపాలు తాగేది. ఆ విషయం తెలిసిన అమ్మ తిట్టేది.

రమ! అలా పచ్చిపాలు ఎందుకు తాగుతున్నావు? ఈ విషయం నాన్నకి తెలిస్తే నీమీద కోపం తెచ్చుకుంటారని చెప్పేది. రమ పట్టించుకునేది కాదు.

తను చెల్లెలను, తమ్ముడిని ఎక్కువగా ప్రేమించేది. వారిమీద ప్రేమతో వారి తల్లిదండ్రులతో దెబ్బలు కూడా తిన్నది.

ఒకసారి తన తమ్ముడు బడికి వెళ్ళకుండ జ్వరం వచ్చిందని అబద్ధం చెప్పి ఇంట్లోనే ఉండడం చూసిన నర్సయ్య, ‘రమ’తో నీవల్లనే వీడు ఇలా తయారవుతున్నాడు, వాడు చెప్పిన మాటలు నమ్మి వాడిని ఇంట్లోనే ఉంచుతున్నావు. వాడి టీచర్లు నన్ను అడుగుతున్నారు. వారికి నేను ఏం సమాధానం చెప్పాలి? అని తనపై కోపంతో కళ్ళు ఎర్ర చేసుకొని దగ్గర ఉన్న కర్రను తీసుకొని రమ తమ్ముడిని (రాజు) కొట్టాడు. ఆపే ప్రయత్నంలో రమ కూడా చాలా దెబ్బలు తిన్నది.

తనకి పెళ్ళి వయసు వచ్చిందని, ఇంకా నలుగురు పెళ్ళికి ఉన్నారని, తన తల్లిదండ్రులు ఆలోచించారు. తక్కువ సమయంలో రమకి పెళ్ళి చేసి అత్తారింటికి పంపించాలని అనుకొని, తెలిసిన వానితో సంబంధాలు మాట్లాడారు.

కొన్ని రోజులకి ఒక సంబంధం వచ్చింది. ఆ అబ్బాయిది నిజామాబాద్, అతని పేరు అశోక్, అతను మేస్త్రీ పనిచేస్తాడు. ఇంటికి డిజైన్‌లు కూడా వేస్తాడు. అతనిది పెద్ద కుటుంబం. నాన్నలేరు, అమ్మా, ఆరుగురు అక్క, చెల్లెల్లు, ఇద్దరు తమ్ముళ్ళు, ఒక అన్న, అన్నకి పెళ్ళయింది, వారికి నలుగురు కుమారులు, ఒక కూతురు, చిన్న చెల్లికి తప్ప మిగతా వారికి పెళ్ళిళ్ళు అయినాయి. అక్కకి ముగ్గురు కూతుళ్ళు, దుబ్బాలో ఉంటారు.

పెద్దచెల్లికి నలుగురు కూతుళ్ళు, ఇద్దరు కుమారులు, వారు కూడా నిజామాబాద్‌లో ఉంటారు. రెండో చెల్లికి ముగ్గరు కుమారులు, నిర్మల్‌లో ఉంటారు. మూడో చెల్లికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు శివాజీనగర్‌లో ఉంటారు. నాలుగో చెల్లికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్ళు భిక్కనూరులో ఉంటారు.

ప్రతి పండుగకి అందరు కలుసుకుంటారు. ఏ సమస్య వచ్చినా అందరు కలిసి పరిష్కరించుకుంటారు. వాళ్ళ పెద్ద అన్నయ్య కంటే ఎక్కువగా ఇతడిని ప్రేమిస్తారు. ఇలా ఆ అబ్బాయి గురించి అన్ని వివరాలు తెలుసుకున్నాడు నర్సయ్య.

నర్సయ్య తరువాత రోజు రమ దగ్గరికి వెళ్ళి, అమ్మా! నీకు పెళ్ళి వయసు వచ్చిందని, నీకో మంచి సంబంధం చూశాము. అబ్బాయి చాలా మంచివాడు, వారికి పెద్ద కుటుంబం అని అన్ని వివరాలు చెప్పాడు.

అప్పుడు రమ నాన్నమీద ప్రేమతో అడ్డు చెప్పలేదు. ఆ పెళ్ళికి ఒప్పుకుంది. అబ్బాయి వాళ్ళతో మాట్లాడారు. కట్నాలు, కానుకలు అన్నింటి గురించి మాట్లాడి పెళ్ళి తేదిని నిర్ణయించారు.

ఊర్లో వారందరికి రమ పెళ్ళి గురించి చెప్పి ఆహ్వానించారు. పెళ్ళికి ముందురోజు ఊరిలో ఆడవాళ్ళు రమ ఇంటికి వచ్చి పెళ్ళి కూతుర్ని చేశారు. అప్పుడే వారందరు రమతో ఇలా అంటారు, నువ్వు చాలా మంచిదానివి, ఇక్కడ నువ్వు కష్టాలను, సుఖాలను చూశావు కాబట్టి, అత్తారింట్లో మంచిగా సుఖంగా ఉండాలి, అని ఆమెని దీవించారు. కొంత సమయం తరువాత అందరు తిని ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోయారు. అలా పెళ్ళిరోజు రానేవచ్చింది. పెళ్ళి పనులు మొదలైయ్యాయి. మగవాళ్ళు కొబ్బరి ఆకులతో "ముత్యాల పందిరి" వేసి బంతిపూలతో మండపాన్ని అలంకరించారు. మరికొందరు వంటలు చేస్తున్నారు. నర్సయ్య వియ్యాల వారికి ఏ లోటు లేకుండా దగ్గరుండి చూసుకుంటున్నారు. అక్క పెళ్ళి అవుతుందని రమ చెల్లెలు, తమ్ముడు సంబుర పడుతూ తమ తల్లిదండ్రులకు, చుట్టాలకు సహాయం చేస్తున్నారు. కొంత సమయం తరువాత పెళ్ళికూతురు,పెళ్ళికొడుకుని పెళ్ళి పీఠల మీద కూర్చొబెట్టాడు. వారిని చూసినవారు, అచ్చం సీతరాములుగా కనిపిస్తున్నారని ఒకరితో ఒకరు మాట్లాడుకొవడం చూసిన నర్సయ్య, పోచమ్మలు ఆనందపడ్డారు. అలా అశోక్ రమల పెళ్ళి సీతారాముల వలె అంగరంగవైభవంగా జరిగింది. రమ అత్తగారి ఇంటిదగ్గర 'క్రిష్ణవేణి' అని పేరు పెట్టారు.



రమ - అశోక్ ల పెళ్ళి (ఎఆర్‌పి క్యాంప్,
ఎడపల్లి మండలం, నిజామాబాద్)

రమ అత్తగారిది మాలపల్లి, అక్కడ అందరు ముస్లింవాళ్ళే ఉంటారు. కొన్నిరోజులకు పెళ్ళికి వచ్చిన చుట్టాలు వెళ్ళిపోయారు. రమ అక్కడి వారితో మాట్లాడేది కాదు.

ఇంట్లో పనులు చేసుకుంటూ, అత్తకి సేవలు చేసుకుంటూ ఉండేది. తన తోటి కోడలు, రమకి సహాయం చేసేది. రమ వంటచేస్తే, తోటికోడలు ఇంట్లో పనిచేసేది.

అందరికి రమనే వండి పెట్టేది. ఇంట్లో వాళ్ళు ఇష్టంగా తినేవారు. అందరు రమ పనిని, వంటని మెచ్చుకునేవారు. అలా కొన్నిరోజులు గడిచిపోయాయి.

ఒకరోజు రమతో పెద్దమరిది, వదిన! మీరు ఇంటి పనిచేసిన తర్వాత ఖాళీగా ఉంటున్నారు. బీడీలు నేర్చుకోండి, అని సలహా ఇచ్చి వెళ్ళిపోయాడు.

అప్పుడు రమ అవునుకదా! నేను ఏదైనా నేర్చుకోవాలి అని తన తోటి కోడలి దగ్గర బీడిలు నేర్చుకుంది. అలా ఖాళీ సమయంలో బీడీలు చేసేది.

కొన్నిరోజులు గడిచాయి. రమ అత్తయ్య చీటికి మాటికి గొడవ పడడం, తిట్టుకోవడం మొదలుపెట్టింది. రమపై కొడుకుకి ఏవో మాటలు చెప్పేది.

అమ్మ మాటలు నమ్మి అశోక్ (రమ భర్త) రమను తిట్టేవాడు.

అశోక్ కోపంతో 'ఎందుకలా! మా అమ్మతో సరిగ్గా ఉండడం లేదు, సరిగ్గా ప్రవర్తించడం లేదు అని, నిన్ను బాగానే చూసుకుంటుంది కదా! అమ్మకి ఎదురు మాట్లాడుతున్నావట, ఇంకోసారి ఇలా చెయ్యకు' అని చెప్పి పనికి వెళ్ళిపోతాడు.

రమ రూమ్‌లోకి వెళ్ళి చాలా బాధపడుతుంది. ఎవరితో చెప్పుకోలేక తనలో తానే కుంగిపోయింది. అయిన తన బాధ బయటపడకుండా అందరి పనులు చేస్తూ ఉండేది.

తన చిన్న ఆడపడుచుకి పెళ్ళి కాలేదు. ఆమెకి సంబంధాలు చూశారు. ఒకరోజు అశోక్ రమతో కూర్చోని, ‘బాయి’ సునీతకి పెళ్ళి చెయ్యాలి, నేను సంబంధాలు చూశాను. వారు బాలేరు, నీకు తెలిసిన వాళ్ళు ఉన్నారా? అని అడిగాడు.

దానికి రమ లేరండి, ‘మీకు తెలిసిన వాళ్ళని చూడండి, బయటి వారిని కాకుండా,’ అని తన భర్తకు భోజనం పెడుతూ చెప్పింది. తరువాత తాను తిని పని చేసుకుంది.

రెండు రోజుల తరువాత సునీత (రమ చిన్న ఆడపడుచు)కి మంచి సంబంధం వచ్చిందని అశోక్ సంతోషంగా ఇంటికి వచ్చి ఇంట్లో వారితో చెప్పాడు. సునీతకి కూడా ఆ అబ్బాయి నచ్చాడు.

ఆ అబ్బాయి పేరు సత్యనారాయణ, వారిది వినాయక్‌నగర్, అమ్మా, నాన్న, తమ్ముడు, చెల్లికి పెళ్ళయింది, తను సిద్ధిపేట్‌లో ఉంటుంది. ఇలా అన్ని వివరాలు చెప్పాడు, అన్ని విని సునీత పెళ్ళికి ఒప్పుకుంది.

మూడు నెలల్లో సునిత, సత్యనారాయణల పెళ్ళి కూడా చాలా ఘనంగా చేశారు.

ఆ పెళ్ళికి రమ కుటుంబం కూడా వచ్చారు. ఆ పెళ్ళికి వచ్చిన వాళ్ళు రమని, తన భర్తని మీకు పిల్లలెంతమంది అని వారిని అడిగారు. ఏ సమాధానం చెప్పలేక వారిలో వారే కుమిలిపోయారు.

వారు చాలా డాక్టర్స్‌ని కలిశారు, తెలిసిన వారిని కలిశారు, అయినా లాభం లేదు. దేవుడు కరుణించినప్పుడే పిల్లలు వస్తారు అని వారి మనస్సుకి వారే నచ్చ చెప్పుకున్నారు. రమ తల్లిదండ్రులు, వచ్చినవారు, అడిగిన వారితో చెప్పారు. ఈ విషయం తెలిసినా వారు ఏం చెయ్యలేకపోయారు. పరిష్కారం కోసం అందరిని, తెలిసిన వారిని కలిశారు కూడా. ఈ విషయం వదిలేసి వారు మామూలుగా అందరితో కలిసిపోయారు. పెళ్ళి అయిన తరువాత సునితని అత్తారింటికి పంపించారు. కొన్ని రోజుల తరువాత, అక్కడ సునిత బాగానే ఉందని వారికి అర్థమైంది.

రెండు సంవత్సరాల తరువాత రమకి తన తల్లిదండ్రులు ఫోన్ చేసి, ‘రమ బాగున్నావా! మేము నిన్ను చూడడానికి వస్తున్నాము’. అని చెప్పారు. ఈ విషయం తన భర్తతో, ఇంట్లో వారితో చెప్పింది, వారు కూడా సంతోషించారు.

మరుసటిరోజు తల్లిదండ్రులు, తమ్ముడు, చెల్లెల్లు వచ్చారు. వారిని చూసి రమకి కన్నీళ్ళు ఆగలేదు. వారిని పట్టుకొని ఏడ్చింది. ఏమైంది, నిన్న బాగానే మాట్లాడావు కదా! ఈరోజు ఎందుకు ఏడుస్తున్నావని అడిగారు. అప్పుడు రమ మిమ్మల్ని చూసి సంతోషం ఆపుకోలేక ఇలా కన్నీరుగా బయటికి వచ్చాయని అసలు నిజం చెప్పకుండా దాటేసింది.

రమ తన వాళ్ళను లోపలికి తీసుకొని వెళ్ళి వారికి మంచినీళ్ళు ఇచ్చి, వంట ఏర్పాట్లు చూసుకుంది. అప్పుడే తన తల్లి (పోచమ్మ) తన దగ్గరికి వెళ్ళి అంత బాగుందా? ఏదైనా జరిగిందా? అని తనని ప్రశ్నించింది. అప్పుడు రమ అంతా బాగుందమ్మా. ఎందుకల అడిగావు? అని తన అమ్మని అడుగుతుంది. ‘అదికాదు, నిన్న బాగానే మాట్లాడావు, ఈరోజు దిగులుగా కనిపిస్తున్నావు అందుకే అలా అడిగాను. చెప్పు, ఏం జరిగింది?’ అప్పుడు రమ, ‘అమ్మా మాకు పెళ్ళి జరిగి ఐదు సంవత్సరాలు అవుతుంది, పాపకాని, బాబు కానీ ఎవరు లేరు. ఈమధ్య జరిగిన సునిత పెళ్ళిలో చూశారు కదా! అందరు ఎలా అడిగారో, మాకు ఏదైనా పరిష్కారం చూడండి మీరే,’ అని పోచమ్మను హత్తుకొని ఏడ్చింది.

అశోక్ పనినుండి ఇంటికి వచ్చేటప్పుడు మరిదికి, మరదళ్ళకు తినడానికి పండ్లు, మిఠాయిలు తెచ్చాడు. వారు వస్తున్నారని తెలిసి ముందుగానే పనినుంచి త్వరగా వచ్చి కావలసిన వస్తువులు తీసుకొని ఇంటికి వచ్చాడు.

రమ భర్త తన మరిదిని, మరదళ్ళను బాగా చూసుకోవడం చూసి రమ, తన తల్లిదండ్రులు సంతోషించారు. రాత్రికి అందరు ఒక్కదగ్గర కూర్చొని, ఆటలు ఆడి, పాటలు పాడి, సంతోషంగా ఆ రోజుని, ఆ సమయాన్ని గడిపారు.

భోజనం చేద్దాం పదండి అంటూ రమ భర్త అందరిని ఒక్కదగ్గర కూర్చోపెట్టాడు. రమ, తనతోటి కోడలు కలిసి అందరికి వడ్డించారు. అప్పుడే తింటున్న రమ తోటి కోడలి కొడుకు, రమ వాళ్ళ తల్లిదండ్రులతో తాతయ్య, అమ్మమ్మా, చిన్నమ్మా చాలా బాగా వంటలు చేస్తుంది. మా అమ్మ వంటలకన్నా ఎక్కువగా చిన్నమ్మ వండిన వంటలు ఎక్కువగా రుచి చూస్తాను, కడుపునిండా తింటాను, అని చెప్పాడు. అలా భోజనం చేసి అందరు పడుకున్నారు.

మరుసటిరోజు రమ తల్లి తనతో నువ్వు దిగులుచెందకు, నేను తెలిసిన వారితో నీ సమస్య గురించి మాట్లాడుతాను అని ధైర్యం చెప్పి పిల్లల్ని తయారవమంటుంది. వారు మేము ఇంటికి రాము, అక్క, బావ దగ్గరే ఉంటాము అని చెప్తారు.

అది విన్న నర్సయ్య (రమ తండ్రి) అక్క, బావ మరికొన్ని రోజుల తరువాత ఇంటికి వస్తారు, అని వారికి నచ్చజెప్తారు. వారు నాన్నకి ఎదురు చెప్పకుండా తయారవుతారు.

రమ భర్త వారి అత్త, మామయ్యతో మీరు జాగ్రత్తగా వెళ్ళిరండి, నేను పనికి వెళ్తున్నా అని నర్సయ్య కాళ్ళు మొక్కి వెళ్ళిపోయాడు.

కొంత సమయం తరువాత రమ కుటుంబసభ్యులు కూడా వెళ్ళిపోయారు. ఇంటికి వెళ్ళిన తరువాత కూడా పోచమ్మకు ఒకే ఆలోచన, కూతురికి పెళ్లి అయి ఐదు సంవత్సరాలు అవుతుంది, ఇంకా పిల్లలు లేరు, అని ఆలోచిస్తూనే ఉంటుంది. 'ఆమెని గమనించిన నర్సయ్య ఏమైంది నీకు? వచ్చినప్పటి నుంచి చూస్తున్నా, ఏదో ఆలోచిస్తున్నావు, చెప్పు ఏమైంది?' అనగానే పోచమ్మ, 'మీకు తెలీదా! నా ఆలోచనంత పెద్ద కూతురి గురించి, దానికి ఇంక పిల్లలు లేరు.

తన ఆడపడుచు పెళ్ళిలో అందరు పిల్లల గురించి అడిగారు. ఏం సమాధానం చెప్పలేక వారిలో వారే కుంగిపోయారు. ఏదో ఒకటి చెయ్యండి, ఇలానే ఉంటే తన అత్త అశోక్‌కి రెండో పెళ్ళి చేయాలనే ఆలోచన వస్తుంది. తన జీవితం పాడైపోతుంది,' అని తను చాలా ఏడ్చింది.

ఒకరోజు నర్సయ్య పొలానికి వెళ్తున్న దారిలో అతని మిత్రుడు కలిసి, ఎలా ఉన్నావు నర్సయ్య, నీ పెద్ద కూతురుకి పెళ్ళి చేశావంట కదా! పిల్లలు ఎంతమంది? అని అడిగాడు. తరువాత అతను నేను పెళ్ళికి రాలేకపోయాను, కొడుకు దగ్గరికి వెళ్ళాను, అందుకే రాలేను క్షమించండి అని చెప్తాడు. మరి! నీకు మనవడా? మనవరాల? అని మళ్ళీ ప్రశ్నిస్తాడు.

అలా అడగగానే నర్సయ్య ముఖం చిన్నదయింది. అది చూసి ఏమైంది? అలా చిన్న ముఖం చేసుకున్నావు చెప్పు, ఏదైనా సమస్యనా! నావల్ల అయితే నేను చెయ్యగలుగుతా, చెప్పు నర్సయ్య, చెప్పు అని అడిగాడు.

తన కూతురి గురించి జరిగిన విషయం చెప్పి దు:ఖించాడు. అది విన్న అతని మిత్రుడు నా దగ్గర ఈ ప్రశ్నకి సమాధానం ఉంది. అనగానే నర్సయ్య ఏంటిది అది? అని ఉత్సాహంతో అతని దగ్గరికి వెళ్ళి చెప్పు, చెప్పు ఏం చెయ్యాలి? ఏం చెయ్యాలి? అని అడుగుతాడు. ఆగు, ఆగు, ఎందుకు అంత తొందర పడుతున్నావు. చెప్తాను, విను.

మన ఊరిలో దర్గా ఉంది. దాని గురించి తెలుసా! అవును, అక్కడ కందురు చేస్తారు కదా! తెలుసు. ఎందుకు చేస్తారో తెలుసా!

ఎందుకు? ఆ దేవుడి దయవల్ల పిల్లలు పుడతారని అలా చేస్తారు. ఎలా చేస్తారో పూర్తి వివరంగా చెప్తాను విను అని నర్సయ్య మిత్రుడు అతనితో చెప్తాడు.

**కందూరు వేడుక :**

ఈ కందూరు (ముస్లిం దేవుడు) "దర్గా" దగ్గర చేస్తారు. ఈ వేడుకను చేసే ముందు ఇంటికి సున్నం వేసి, గంగా స్నానానికి వెళ్తారు. మేకలను తీసుకొని ముందురోజు రాత్రి దర్గా దగ్గరికి వెళ్ళి అక్కడ నిద్ర చేస్తారు. తెల్లవారు జామున ఐదు గంటల నుండి పనులు మొదలవుతాయి. మేకలను, దర్గాను శుభ్రం చేసి, పూలతో అలంకరిస్తారు. ఆ దర్గాలోపలికి అబ్బాయిలకి తప్పితే అమ్మాయిలకు ప్రవేశం లేదు. ఎందుకంటే అమ్మాయిలకు నెలసరి ముట్టుడు వుంటుందని దర్గా బయటనే ఉంటారు. మళ్ళీ ఆ దేవుడు చాలా మహిమ గలిగిన వాడు కూడా. అందుకే అబ్బాయిలకే దర్గాలోపలికి ప్రవేశం ఉంటుంది.

ముందుగా దేవుని దగ్గర నైవేద్యంగా "స్వీట్ (మలిద)" నైవెద్యంగా పెడుతారు. ఇది కేవలం కందూరు చేసినప్పుడు మాత్రమే పెడుతారు. ఈ మలిదను చపాతితో మరియు రవ్వతో చేస్తారు. (రవ్వలో నెయ్యి కలిపి చెపాతి ముద్దలా చేసుకొని చపాతిలా చేసి ముక్కలుగా చేసుకొని బెల్లం పానకంలో వేస్తారు. అలా తయ్యారు చేసిన మలిదను దేవునికి నైవేద్యంగా పెడుతారు. సాహెబులు మేకలను కోసి వంటలను చేస్తారు. అలా ఇంకొక వూపు మంగళివారు వచ్చి, ముందుగా 5 కత్తెరాలు మేనమామతో వెంట్రుకలు తీయించి, తరువాత మంగళి అతను పూర్తిగా వెంట్రుకలు తీస్తారు. వంటలు పూర్తి అయిన తరువాత నైవెద్యంగా పెట్టిన ఆహారం అందరికి వడ్డిస్తారు. తీసిన వెంట్రులకను ఒక బట్టలో కట్టి అక్కడ ఉన్న చెట్టుకి కడుతారు. అలా కందూరు వేడుక ముగుస్తుంది.

ప్రతి శుక్రవారం అక్కడే ఉంటున్న వీరయ్య కుటుంబం అతని పెద్ద కొడుకుకి 'మొగలాలి బాబా' వస్తాడు అతను చెప్పినట్టు చేస్తే అది జరుగుతుంది. చాలా ఊరిలో నుంచి ప్రజలు ప్రతి శుక్రవారం, ఆదివారం వస్తారు. మీరు వెళ్ళి కలవండి వారు మీ సమస్యకు సమాధానం చెప్తాడు, అని చెప్పి వెళ్ళిపోయాడు.

వెంటనే నర్సయ్య ఇంటికి వెళ్ళి తన భార్యతో ఈ విషయం చెప్పి సంతోషపడతాడు. అప్పుడే రమ నుంచి ఫోన్ వస్తుంది. రమ నీకు మేమే చేద్దాం, అనుకున్నాము, నువ్వే చేశావు. ఏమైంది! అయ్య చెప్పండి. అమ్మా! రమ మన ఊరిలో దర్గ ఉంది కదా, అక్కడికి వెళ్దాం నువ్వు, అల్లుడు ఇద్దరు రండి, అని చెప్పి ఫోన్ పెట్టేస్తారు.

వెంటనే రమ తన అత్తయ్య దగ్గరికి వెళ్ళి జరిగిన విషయం చెప్తుంది. రమ అత్తయ్య అవునా! మీరు వెళ్ళండి అని తన కొడుకుని పిలిపించి, నువ్వు కోడలిని తీసుకొని వారి ఊరికి వెళ్ళు. ఎందుకు? అని ఆశ్చర్యపోతాడు. రమ అత్తయ్య, రమ భర్తకి జరిగింది చెప్తుంది. అవునా! సరే, మేము రేపు వెళ్తాము అని తన అమ్మతో చెప్పి రమతో, "బాయి" రేపు వెళ్దాం, తొందరగా అన్ని బట్టలు సర్దిపెట్టు ఉదయం 10 గంటలకు వెళ్దాం అంటూ పనిమీది సమాన్లు తీసుకొని సైకిల్‌మీద వెళ్తారు.

మరుసటి రోజు రమ తన భర్త ఊరికి వెళ్తారు. ఆ విషయం తెలిసి రమ తమ్ముడు, చెల్లెలు చెరువులో చెపపిల్లలు గంతులు వెస్తున్నట్లు సంతోషపడ్డారు. అల్లుడు, కూతురు వస్తున్నారని నర్సయ్య, పోచమ్మ కూడా సంతోషంతో పండి వంటలు చేసి రెడీగా పెట్టారు. నర్సయ్య అల్లుడు, కూతురు రాగానే కాళ్ళు, చేతులు కడుక్కొడానికి నీళ్ళు ఇచ్చి తుడుచుకోడానికి టవల్ ఇచ్చారు. అలాగే ఇంట్లోకి తీసుకొని వెళ్ళి కుర్చీ వేసి త్రాగడానికి మజ్జిగ ఇచ్చారు. అశోక్ మరదళ్ళు, మరిది బావా అంటూ అతని చుట్టూముట్టారు. రాత్రి కగానే అందరు ఒకదగ్గర కూర్చున్నారు. పోచమ్మ అల్లుడి కోసం చేసిన మటన్ కురని వడ్డించింది. అలా కబుర్లు చెప్పుకుంటు భోజనం చేసారు. తరువాత ఆరుబయట చాపలు వేసుని కూర్చొని కబుర్లు చెప్పుకుంటూ పడుకున్నారు.

మరుసటి రోజు నర్సయ్య, పోచమ్మ కూతుర్ని, అల్లుడిని తీసుకొని దర్గా దగ్గరికి వెళ్ళారు. అక్కడ ఎవరు కనిపించలేదు. అప్పుడు పోచమ్మ నర్సయ్యతో బావ ఇక్కడ ఎవరు లేరేంటీ అని చుట్టూ చూసింది. అశోక్, రమ కూడ చూసారు. అలా నడుచుకుంటూ ముందుకు వెళ్ళారు. అక్కడ ఒక గుడిసె వారికి కనిపించింది. అక్కడ చాలా మంది కనిపించారు. ఏమైంది! అక్కడ అంతమంది ఉన్నారు! అని ముందుకు వెళ్ళారు. లోపలికి వెళ్ళి చూస్తే, పెద్ద పాము పుట్ట సగం అ గదిని ఆవరించింది. ఆ పక్కనె ఒక వ్యక్తి ఆకుపచ్చ దుస్తులు వేసుకొని ఉన్నాడు, కళ్లకు నల్ల కళ్ళద్దాలు ప్రక్కకె ఏవో కాగితంలో చుట్టి ఉన్నాయి. ఒక గంపలో నిమ్మకాయలు ఆ పక్కకె నల్ల తాడు దానికి ఒక ఇనుప వస్తువు చుట్టి ఉంది. ఆ వ్యక్తి ఎడమ ప్రక్కకు నెమలిఈకల కట్ట ఉంది. వాటిని చూసిన రమ, అశోక్, పోచమ్మలకు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. అక్కడ ఉన్న ఒక వ్యక్తికి అడిగారు. అతను ఇలా వివరించారు.

అతని పేరు 'వెంకటేష్'. అతనికి 'మొగలాలి బాబా' దేవుడు ప్రతి శుక్రవారం, ఆదివారం పూనుకుంటాడు. ఎంతో మంది వచ్చి వెళ్తుంటారు. వచ్చిన వారికి "ఊదు, తాయత్తు ఇచ్చి నెమలిఈకలతో నిమురుతాడు" అని ఆ వ్యక్తి చెప్తాడు. అది విని అశోక్, రమ వరుసలో కూర్చుంటారు. వాళ్ళ వంతు వచ్చేవరకు ఎదురుచూశారు. కొంతసేపటికి వారి వంతు వచ్చింది. వెళ్ళి ఆయనను కలిశారు. వాళ్ళని చూడగానే జరిగింది అర్థమైంది. వారితో మీకు ఏం సమస్యలేదు, కొంచెం దోషం ఉంది. పూజలు చెయ్యండి, అని చెప్తాడు. అప్పుడు నర్సయ్య ఎప్పటి నుంచి మొదలుపెట్టాలి అని అడుగుతాడు. వెంటనే అతను మీరు ప్రతి శుక్రవారం వచ్చి దర్గాని శుభ్రం చెయ్యాలి, ఉపవాసం ఉండాలి. ఇక్కడ నిద్ర చెయ్యాలి, అని చెప్తాడు. అలానే చేస్తాం అని ఇంటికి వెళ్తారు.

రమ, తన భర్త ఇంటికి వెళ్ళి ఇంట్లో వారికి ఈ విషయం చెప్తారు. రమ అత్తయ్య ఒప్పుకుంటుంది. అలా ప్రతి శుక్రవారం వెళ్ళి ఉపవాసం ఉండి, దర్గను శుభ్రం చేసి, నిద్ర చేసేవారు. అలా రెండు సంవత్సరాలు గడిచింది.

ఒకరోజు రమ ఇంట్లో పనిచేస్తుండగా కింద పడిపోయింది. అది గమనించిన తన తోటి కోడలు వెళ్ళి చూసి అత్తయ్య! అత్తయ్య! అని కంగారుపడి ఆమె దగ్గరికి వెళ్ళింది, ఏమైంది? ఎందుకు కంగారు పడుతున్నావు, ఏం జరిగింది, చెప్పు? అని అడుగుతుంది. వెంటనే లక్ష్మి (రమ తోటికోడలు) రమ ఉన్నట్టుండి కిందపడిపోయింది, చూడండి అంటూ, ఇద్దరు రమ దగ్గరికి వెళ్తారు. పెంటమ్మ (రమ అత్త) చూసి రమ గర్భవతి అన తెలుసుకుంది. ఈ విషయం రమ భర్తతో నీ భార్య తల్లవుతుంది అని సంతోషంగా చెప్పింది.

ఆ విషయం తెలుసుకున్న రమ భర్త వెంటనే స్వీట్స్ తీసుకొని ఇంటికి వచ్చి రమకి తినిపించి, ఎత్తుకొని తిప్పాడు. ఆగండి, ఆగండి కళ్ళు తిరుగుతాయి. మీ సంతోషాన్ని ఆపుకోండి, అని తన భర్తకి స్వీట్స్ తినిపించింది.

తన భర్త వెంటనే తన అక్కచెల్లెల్లకు చెప్పాడు. రమ తన కుటుంబ సభ్యులకు చెప్పింది. ఇరువురు కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దులు లేవు.

మరుసటిరోజు రమ తల్లిదండ్రులు వచ్చి రమని చూసి వెళ్ళారు. అప్పటి నుంచి రమ భర్త రమని కంటికి రెప్పలా చూసుకోవడం మొదలుపెట్టాడు. ఇంట్లోవాళ్ళు కూడ రమని చక్కగా, ఇబ్బంది లేకుండా బాగా చూసుకున్నారు.

నెలనెల హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళేవారు. అశోక్ రమ కోసం కడుపులో ఉన్న బిడ్డకోసం చాలా తపించాడు. కొడుకు పుడితే ఏం చెయ్యాలి? కూతురు పుడితే ఏం చెయ్యాలి? వారికి ఏ పేరుపెట్టాలి, అని చాలా ఆలోచించాడు. అది చూసిన రమకి నవ్వు వచ్చేది, ఇప్పుడే ఇలా ఉంటే బిడ్డ పుట్టాక ఏంచేస్తారో? అని మనసులో నవ్వుకుంది.

కొన్నిరోజుల తరువాత సునిత నెల తప్పిందనే విషయం రమ అత్తంటి వారికి తెలిసింది.

రమకి, సునితకి నాలుగు నెలలు గ్యాప్ ఉంటుంది. రమ తమ్ముడు తన అక్కకోసం పాలు, పెరుగు, పువ్వులు, పండ్లు తెచ్చేవాడు. ఎందుకంటే! రమకి అవి అంటే చాలా ఇష్టం. అందుకే తన తమ్ముడు (రాజు) తెచ్చేవాడు. రమని పలుకరించి మరుసటిరోజు వెళ్ళేవాడు. చెల్లెల్లు కూడా వచ్చి చూసేవాళ్ళు.

తొమ్మిదవ నెల డాక్టర్ రమకు ప్రసవం తేది ఇచ్చారు, జాగ్రత్తగా ఉండండి అని చెప్పారు.

ఇంటికి వెళ్ళిన తరువాత రమ భర్త ఇంట్లో వారితో చెప్పి తనని జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. అప్పటినుంచి రమభర్త పనికి వెళ్ళకుండా రమతోనే ఉండేవాడు. అలా ప్రసవం తేది వచ్చింది. తనకి నొప్పులు మొదలయ్యాయి, చాలా ఇబ్బంది పడింది.

రమ భర్త తన బాధను చూసి త్వరగా హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళాడు. అక్కడ 'నార్మల్ డెలివరి' కష్టం, సిజేరియన్ చెయ్యాలి, అప్పుడు కూడా ఇద్దరిలో ఒక్కరినే బ్రతికించగలం అని చెప్పారు.

అది విన్న రమ, నాకు ఏమైనా పర్వలేదు, కానీ నా బిడ్డ క్షేమంగా ఉండాలి అని ఏడ్చింది. సరేనమ్మ మేము ఇద్దరిని బ్రతికించడానికి ప్రయత్నిస్తాం, అని తనని లోపలికి తీసుకొని వెళ్ళారు.

ఆరోజు తేది 09.01.1996, రాత్రి 2 గంటలకి పండంటి బాబుకి జన్మనిచ్చింది. అలా తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు అని డాక్టర్స్ చెప్తారు.

ఆ విషయం అశోక్ వాళ్ళ కుటుంబ సభ్యులకు, అత్తయ్య వాళ్ళకి ఫోన్ చేసి చెప్తాడు. ఆ మాట విని అందరు హాస్పిటల్‌కి వచ్చి చూస్తారు. ఐదు రోజుల తరువాత తనని ఇంటికి తీసుకొని వెళ్తారు.


ఇరవై ఒక్క రోజుల తరువాత బారసాల చేశారు. పేరు ఏం పెట్టాలి? అని ఆలోచించారు. అప్పుడు నర్సయ్య, 'మోహన్' అని పెడదాం! ఎందుకంటే, 'మొగలాలి బాబా' దయవల్ల పుట్టారు కదా! అందుకే మోహన్! పేరు పెడదాం, అనగానే అందరికి నచ్చి, మేనత్తతో "మోహన్" అని పేరు పెట్టిస్తారు.

మూడునెలలు రమ తన పుట్టింట్లో ఉంది. వాడిని ఒక్క నిమిషం కూడా వదిలి ఉండేవారు కాదు. ఎప్పుడు వాడిని ఆడిస్తూ చాలా ముద్దు చేసేవారు. కాళ్ళు కింద పెట్టకుండ చూసుకునేవారు.

అలా మూడు నెలలు గడిచాయి. రమ భర్త వచ్చి తనని, కొడుకుని ఇంటికి తీసుకొని వెళ్ళాడు. అక్కడ అందరు మోహన్ కోసం ఎదురుచూస్తూ, గుమ్మంలో నిల్చుంటారు. వాళ్ళు రాగానే దిష్టి తీసి ఇంట్లోకి తీసుకొని వెళ్తారు. ముందుగా పెంటమ్మ (రమ అత్త) తీసుకొని చాలాసేపు ముద్దాడుతుంది. తరువాత ఆడపడుచులు తీసుకున్నారు. బాబాయిలు, పిన్నిలు, అన్నలు, బావలు, వదినలు ఒకరి తరువాత ఒకరు ఎత్తుకునే ఉన్నారు. అందరి ముఖంలో సంతోషం చూసి రమ చాలా ఆనందపడింది. వాడికోసం అందరు డ్రెస్‌లు, బొమ్మలు చాలా తెచ్చారు.

రమ కొడుకు పుట్టిన నాలుగు నెలల తరువాత సునితకు కూడా 12.06.1996 రోజున కొడుకుని కన్నది. ఆ బాబుకి కూడా 'మోహన్' అని పేరుపెట్టారు.

ఇలా ఇద్దరికి సంవత్సరం గడిచాయి. మోహన్ మొదటిపుట్టిన రోజు వేడుకలు ఘనంగా పండగలాగా చేశారు, అందరు వచ్చారు.



Mounika Sikoti





పుట్టినరోజు బహుమతులు ఇచ్చారు. పుట్టిన రోజు వేడుకలు అయిపోయిన తరువాత ఎవరింటికి వారు వెళ్ళిపోయారు.

చాలా సంవత్సరాల తరువాత పుట్టాడని, రమ తన భర్త వాడికి ఏది కావాలన్నా అది నిమిషాల్లో తెచ్చేవారు. అలానే బాబాయిలు, అన్నలు కూడా మోహన్ ఏది కావాలి అంటే అది నిమిషాలల్లో తెచ్చిపెట్టేవారు, అలా వాడిని చాలా గారాబంగా పెంచారు.

రెండు సంవత్సరాల తరువాత రమ తల్లిదండ్రులు ఫోన్ చేసి మీ పెద్ద చెల్లికి మంచి సంబంధం వచ్చింది, అతను కూడా అశోక్‌లాగా మంచివాడు. పేరు భూమయ్య, ఊరు గుండారం, వచ్చేనెల పెళ్ళి తేదీ తీశాము, మీరు రావాలి అని చెప్తారు.

రమ తన ఇంట్లో చెప్పింది వారు కూడా ఒప్పుకున్నారు. యధావిధిగా వారి పనులు నడుస్తున్నాయి. మోహన్ వారి అన్నలతో కలిసి ఆడుకుంటున్నాడు. ఇలా నెల గడిచి, పెళ్ళి సమయం రాగానే రమ, తన భర్త కలిసి రాజేశ్వరి (రమ పెద్ద చెల్లి) పెళ్ళికి వెళ్ళారు. పెళ్ళిలో అందరు మోహన్‌ని చూసి చాలా చక్కగా ఉన్నాడు, బాబు అని వాడిని అందరు ముద్దాడారు.

అలా పెళ్ళి అయిపోయి ఇంటికి వస్తున్నప్పుడు రమ భర్తకి ఫోన్ వచ్చింది, మీ చిన్న చెల్లికి మళ్ళీ కొడుకు పుట్టాడు.

తొందరగా రండి అని చెప్తారు, వెంటనే సునిత దగ్గరికి వెళ్ళి, పలకరించి బయటకి వస్తుండగా, అక్కడ రమని చూసిన చుట్టాలు నీకు ఒక్కడే కొడుకా! ఇంకా పిల్లలు లేరా? అని మళ్ళీ అడిగారు. లేరు, వాడు చిన్నగానే ఉన్నాడు కదా! చూద్దాం అని చెప్పి అక్కడినుంచి వెళ్ళిపోయింది.

కొన్నిరోజుల తరువాత రమ పెద్ద మరిదికి పెళ్ళి చేశారు. సంవత్సరానికి అతనికి కొడుకు పుట్టాడు. అదే సంవత్సరంలో రమ పెద్ద చెల్లికి కూతురు పుట్టింది. నర్సయ్యకి మోహన్ అన్నా, స్రవంతి అన్నా (రమ చెల్లి కూతురు) చాలా ఇష్టం. నర్సయ్య, వాళ్ళ ఇద్దరి పుట్టిన రోజులని జరిపించేవాడు. అలా మోహన్ మూడవ పుట్టిన రోజుని జరుపుతారు.



Mounika Sikoti

**బోనాల పండుగ :**

ఈ పండుగని ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో చేస్తారు. ఈ పండుగ ముందు రోజు అంగడికి వెళ్ళి రెండు చిన్న కుండలు, రెండు పెద్ద కుండలు, వాటి మీద దీపం పెట్టడానికి రెండు దీపం కుందులు, పసుపు, బియ్యం, కంకుమ, వేపకొమ్మలు, నూనె, కాటన్ పీస్, బెల్లం తీసుకుంటారు. ఊరివారందరు కలిసి డబ్బులు వేసి మేకలు కొంటారు.

పండుగ రోజు ఉదయాన్నే లేచి, ఇంటిని శుభ్రం చేసి గుమ్మనికి మామిడి కొమ్మలు కడుతారు. కట్టెల పొయ్యిమీద కుండలను పెట్టి నెవెద్యంగా బెల్లం అన్నం చేస్తారు. తరువాత కుండకి పసుపు, కుంకుమ పెట్టి, చుట్టు వేపకొమ్మలను అల్లుతారు. ఆ కుండపైన చిన్న కుండపెట్టి అందులో బెల్లం పానకం చేస్తారు. దానిపై చిన్న దీపం కుందులు పెట్టి అందులో నూను వేసి కాటన్‌పీస్ తీసుకొని అందులో బియ్యంపోసి దానిని వత్తిలా చేసి దీపం వెలిగిస్తారు. అలా బోనం తయ్యారవుతుంది. డప్పులతో బోనాలను అమ్మావారి గుడి దగ్గరికి తీసుకొని వెళ్ళి నైవెద్యం పెట్టి మేకలను కోస్తారు. ఇలా చేస్తే ప్రతి సంవత్సరం వర్షాలు పడుతాయని ఊరి వారి నమ్మకం. అందుకే ప్రతి సంవత్సరం బోనాల పండుగను చేస్తారు. ఈ పండుగకు వేరే ఊరిలో ఉన్న ఆడపిల్లలు పుట్టింటికి వస్తారు. అలాగే వేరే ఊరిలో పని చేసుకుంటూన్న వారు కూడా పండుగ సమయానికి తమ తమ ఊరిలోని వారి ఇంటికి వెళ్తారు.

బోనాల పండుగకి రమ అత్తారింటివాళ్ళు అందరు వచ్చేవాళ్ళు. మోహన్ కూడా చాలా ఉత్సాహంగా అమ్మమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళేవాడు. అక్కడ మామయ్య, పిన్నిలు వాడిని కింద కాళ్ళు పెట్టకుండా ఒకరి తరువాత ఒకరు ఎత్తుకుంటూ ఆడిపించారు. రమ వాళ్ళ ఇంటి చుట్టు  ఖాళీ స్థలం ఉంటుంది. అక్కడ రమ తన చెల్లెలు పూలమొక్కలు, పండ్లమొక్కలు పెట్టారు. రమకి పువ్వులంటే చాలా ఇష్టం కాబట్టి, ప్రతిసారి ఇంటికి వెళ్ళినప్పుడు తలనిండా పువ్వులు పెట్టుకునేది. రమతోపాటు తన చెల్లెలు కూడా తలనిండా పూలు పెట్టుకునేవారు. పోచమ్మ నైవేద్యం తయ్యారు చేస్తే రమ తన చెల్లెలు పట్టుచీరలు కట్టుకొని అందంగా ముస్తాబై కాళ్ళకు పసుపు పుసుకునేవారు. చిన్నదైన సరస్వతి బోనమెత్తుకునేది. మిగితవాళ్ళు ఆమె వెనుక నడుస్తూ గుడికి వెళ్ళెవారు. సాయంత్రం అందరు కలిసి వంటలు చేసుకొని తిని ఆడుకునేవారు. అలా రమ వాళ్ళు సంతోషంగా బోనాల పండుగ చేసుకొని ఇంటికి వెళ్ళిపోయే వారు. ఇలా సంతోషంగా బోనాల పండుగ చేసుకొని ఇంటికి వెళ్ళిపోయెవారు.

Mounika Sikoti

అప్పుడు మోహన్‌కి ఆరుసంవత్సరాలు. రమ మోహన్‌ని బడికి వెళ్ళడానికి తయారుచేస్తుంది. అశోక్ పనికి వెళ్ళడానికి తయ్యారవుతున్నాడు. అతనికి ఫోన్ రింగ్ అవుతున్న శబ్ధం విని బయటి గదిలోకి వెళ్ళాడు. ఫోన్ చూస్తే రాజు నెంబర్ కనిపించింది. లిఫ్ట్ చేసి ఏమైంది రాజు ఇంత ఉదయమే ఫోన్ చేసావు. బావా నాన్న చనిపోయారు. మీరు, అక్క తోందరగా రండి అంటూ ఏడుస్తూ చేప్పాడు. అశోక్ ఆశ్చర్యంతో ఎప్పుడు? ఏలా? జరిగింది అంటూ వివరాలు అడిగాడు. అప్పుడు రాజు తెలిదు బావా ఉదయం అమ్మ లెపితే లేవలేదు. శ్వాస ఆడలేదు. ఏమైందో అని డాక్టర్‌ని పిలిపించి చూపిస్తే నాన్న చనిపోయాడు అని చెప్పాడు. ఆ విషయం తెలిసిన వెంటనే మీకు ఫోన్ చేశాను అని చెప్పాడు. జరిగిన విషయం అశోక్ రమతో, ఇంట్లో వారితో చెప్పి రమ పుట్టింటికి వెళ్ళారు.

నర్సయ్య ఆయుర్వేద వైద్యుడు, అన్ని రోగాలకు మందులు ఇచ్చే అతను తన రోగానికి మందు కనుక్కోలేకపోయారు. ఏదో కీటకం కరిసింది, ఆ విషయం ఇంట్లో వాళ్ళకు తెలవనీయకుండా చూసి, కొన్ని రోజులకు చనిపోయాడు. ఆ విషయం తెలిసిన రమ పరిగెత్తుకుంటూ తన తల్లిని హత్తుకొని ఏడ్చింది. అక్క నాన్న అంటూ చెల్లెలు రమని పట్టుకొని ఏడ్చారు. తరువాత చేయవల్సిన దినకర్మలు చేసి, రమ, అశోక్  వాళ్ళ ఇంటికి వెళ్ళిపోయారు. రెండు సంవత్సరాలు గడిచాయి. రమ చిన్న మరిది వీరేందర్, ఇంట్లో వాళ్ళని ఒప్పించి తన మేనకోడలిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అలా అందరు ఒకే ఇంట్లో ఉండేవారు, తరువాత కొన్ని రోజులకు పెంటమ్మ ఒకరోజు కూర్చొని ఇలా ఆలోచిస్తుంది. నలుగురి కొడుకులకి పెళ్ళిలు అయిపోయాయి. ఇప్పుడు ఏలాంటి ఇబ్బంది లేదు. నాలుగురు బాగా ఉంటూన్నారు. నేను చనిపోయిన తరువాత వీరిమధ్య గొడవలు వస్తే ప్రమాదం అవుతుంది. కాబట్టి ఇల్లు అమ్మేసి ఏవరిది వారికి స్థలాలు ఇస్తే వారి బతుకు వారు బతుకుతారు. నలుగురి మధ్య ఎలాంటి గొడవలు రావని ఈ ఇల్లు కూడా ఇబ్బందిగా ఉండచ్చు, ఎవరు నాతో చెప్పడం లేదని మలాపల్లిలో ఉన్న ఇల్లు అమ్మేసి వచ్చిన డబ్బులు అలానే ఖర్చులకి నా కొడుకులు ఇచ్చిన డబ్బులతో స్థలాలు కొంటానని తెలిసిన వారికి మాట్లాడి మాలపల్లిలో ఇల్లు అమ్మేసి సాయినగర్ రోడ్ నెం.3 లో నలుగురి అన్నదమ్ములకు స్థలాలు కొని వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించింది.

అలా చిన్న కొడుకు (వీరేందర్) తన స్థలంలో ఇల్లు కట్టాడు. దాని కోసం రమ భర్త కూడా పనిచేశాడు. అప్పటికి రమ మళ్ళీ గర్భవతి అయిన తను కూడా భర్తకి సహాయం చేసేది. ఇల్లు కట్టడం పూర్తయినాక అదే ఇంట్లో 03.06.2004 తెల్లవారుజామున పాపపుట్టింది. రమ కంటే మూడు నెలల ముందు సునీత కూడా 19.02.2004 రోజున పాపకి జన్మనిచ్చింది. రమ కూతురు చాలా సన్నగా పుట్టింది. ఆ పాపని చూసి రమ చాలా బాధపడ్డది. వారి ఇంట్లోవారు కూడా పాపని చూసి బాధపడ్డారు. అప్పుడు రమ వాళ్ళ అమ్మ ఎందుకు భయపడుతున్నారు, రమ కూడా ఇలానే పుట్టింది కానీ పదకొండు సంవత్సరాలకి, తరువాత లావు అయ్యిందని చెప్పి వారిని ఓదార్చింది.

సునిత కూతురికి, రమ కూతురికి ఇద్దరికి 'మౌనిక' అని పేరుపెట్టారు. రమ మూడో చెల్లి (గంగా) తన దగ్గరే ఉండి పాపని చూసుకుంది.

రోజు పాపకి స్నానం చేయించి తయారుచేసి పడుకోబెట్టింది. రమ ఇంట్లో పని చేసి రమ భర్తని పనికి పంపించేది. మోహన్ చెల్లిని ఆడిపిస్తూ ఉండేవాడు.

ఒకసారి రమ అమ్మ చిన్న చెల్లి ఇద్దరు మోహన్, మౌనికని చూడడానికి వచ్చి వెళ్ళారు. అయితే వారి మీద పెంటమ్మ, వీరేందర్ ఇద్దరు వాచ్, డబ్బులు పోయాయని దొంగతనం నింద వేశారు. రమ వారితో వాదించింది. 'వారిని రప్పిస్తా, వారు అలాంటి వారు కాదు. ఎందుకలా నిందలు వేస్తున్నారు? వారు దొంగతనం చేయడం చూశారా? తెలవకుండ, చూడకుండ, దొంగతనం నింద ఎలా వేస్తారు?' అని ఫోన్ చేసి జరిగింది చెప్పి వారిని రమ్మని చెప్తుంది.

వారిమీద దొంగతనం నింద చెరుపుకోవడానికి పోచమ్మ, సరస్వతి (రమ చిన్న చెల్లి) ఆటోలో ఎక్కి వస్తారు. వారు వస్తున్న దారిలో ఆటోకి లారీ ఢీకొని యాక్సిడెంట్ అవుతుంది. దానితో సరస్వతికి గాయాలవుతాయి. పోచమ్మ తలకి బలంగా దెబ్బ తగులుతుంది. వెంటనే హాస్పిటల్‌కి తీసుకొని వెళ్తుంది. ఆ విషయం తెలిసి రమ, తన భర్త హాస్పిటల్‌కి వెళ్తారు. అప్పుడు సరస్వతి వారి మీద చాలా కోపంగా మాట్లాడుతుంది. మీ వల్లనే మా అమ్మ చావు బ్రతుకుల్లో ఉంది అని వారిని అక్కడి నుండి పంపించింది.

రమ ఇంటికి వెళ్ళి గదిలోకి పరుగెత్తుకుంటూ, తలుపు ప్రక్కన కూర్చొని ఎక్కి ఎక్కి ఏడ్చింది. తరువాత కోపంతో కన్నీళ్ళు తుడుచుకుంటూ మీ వల్లనే మా అమ్మకి యాక్సిడెంట్ అయింది. చూడడానికి వెళ్తె మా చెల్లి నన్ను, మీ కొడుకుని అక్కడి నుంచి పంపించింది. అమ్మకు ఏమైన అయితే దానికి మీరు, మీ చిన్న కొడుకే కారణం అని పెంటమ్మతో అంటుంది. అది అంత గమనించిన అశోక్ బాయి చాలా ఎక్కువగా మాట్లాడుతున్నావు, మాటలు జాగ్రత్త అంటూ లోపలికి వెళ్తడు. రమ అశోక్‌తో ఏం జరిగిందో మీకు తెలుసు అయిన మీరు నన్నే అంటూన్నారు. అని ఏడుస్తూ బయటకు వెళ్ళిపోతుంది.

ఏం చెయ్యాలో తోలియక తన మూడో చెల్లికి ఫోన్ చేసి ఎలా ఉందో తెలుసుకుంది. గంగ (మూడోచెల్లి) రమతో అమ్మ తలకి బలంగా దెబ్బతగలడంతో పిచ్చిదయింది, అని చెప్పింది. రమ తన భర్తతో ఈ విషయం చెప్పి చాలా ఏడ్చింది. ఈ విషయం రాజు (రమ తమ్ముడు)కి కూడా తెలుసు, కానీ రాలేని పరిస్థితి. అతను చెన్నైలో ఉండడం వల్ల రాలేకపోయాడు.

కొన్ని రోజులకు వాళ్ళ అమ్మ కోలుకుంది. చూడడానికి రమ, తన భర్త వెళ్ళారు. అప్పుడే సరస్వతిని చూసి, ఆమె దగ్గరికి వెళ్ళి, 'తప్పు మాదే 'సరు' (సరస్వతి ముద్దుపేరు) మమ్మల్ని క్షమించు. మీ అక్క మీ అమ్మ గురించి తెలిసినప్పటి నుంచి సరిగ్గా నిద్రలేదు, తిండిలేదు, మోహన్, మౌనికలని కూడా సరిగ్గా పట్టించుకోలేదు.' అని ఆశోక్, సరస్వతికి సర్దిచెపుతారు. ఇలా జరిగింది చెప్పగానే సరస్వతి మనసు కరిగిపోయి క్షమించండి, అమ్మకి అలా జరగడంతో ఏం తోచలేదు కోపంతో అలా మాట్లాడాను. బావా, అక్క క్షమించండి అంటూ రమని పట్టుకొని ఏడ్చింది. రమ పర్వలేదులే నీ గురించి నాకు తెలుసు ఎడవకు అంటూ తన కొంగుతో కన్నీళ్ళు తుడిచి ఓదార్చింది.

అలా సరు వారిని ఇంట్లోకి తీసుకొని పోయింది. మళ్ళీ అందరు ఒక్కటయ్యారు. తరువాత కొన్ని రోజులకు రమ అమ్మ కోలుకొని ఇంటికి వచ్చింది. ఆమెను చూసి రమ మనసు సంతోషంతో నిండిపోయి, అమ్మా! అంటూ తనని హత్తుకుంది. మరుసటిరోజు పోచమ్మ (రమ తల్లి) తన మనమరాలి (మౌనిక)కి స్నానం చేపిస్తున్నప్పుడు మోరిలో పడిపోయింది. ఎందుకంటే; చాలా సన్నగా ఉండటం వల్ల కాళ్ళ సందులో నుండి జారి మోరిలో పడిపోతుంది.

ఆ విషయం తెలిసిన ఇంట్లో వారందరు కంగారుపడ్డారు. వెంటనే హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళి చూపించారు. డాక్టర్ పర్వలేదు, ఎక్కువ గాయాలు కాలేవు. మీరు కంగారుపడకండి, అని వారికి ధైర్యం చెప్పి కావాల్సిన మందులు రాసిచ్చి పంపించాడు. పదిరోజుల తరువాత పాపకి బాగైంది. పోచమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళిపోయింది. వెళ్ళిపోయేముందు రోజు రమ భర్తతో, వాళ్ళ అత్తమ్మతో పోచమ్మ మాట్లాడుతూ ఇలా అంటుంది. వదిన దసరా పండుగ వస్తుంది కదా! మీరందరు ఇంటికి రావాలి, నా భర్త చనిపోయాక మళ్ళీ అందరం కలవలేము.

నా భర్త మొక్కు ఉంది. ఆ మొక్కు తీర్చకముందే చనిపోయారు. ఈసారి అందరం కలిసి ఆ మొక్కును తీర్చాలి అంటూ చెప్తుంది. వారు కూడా ఒప్పుకుంటారు. అలా దసర పండుగ రానే వచ్చింది.

**దసర పండుగ :**

ఈ పండుగ "ఆశ్వీయుజ మాసంలో" పదిరోజులు జరుపుకుంటారు. " చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను 'విజయదశమి' అని పిలుస్తారు. " ఒక్కోరోజు ఒక్కో దేవతని నిష్టగా పూజిస్తారు.

పండుగరోజు తెల్లవారుజామున లేచి ఇంటిని శుభ్రం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు కట్టి, ఇంట్లో పెద్దలకు నచ్చిన పిండి వంటలను 5 రకాల కూరగాయలు, మాంసంతో వంటలు చేసి, కొత్త బట్టలు ఎక్కిస్తారు. అలా కొత్త బట్టలు వేసుకొని జమ్మి గుట్టకు వెళ్తారు. జమ్మి తెంపి సమర్పించి తరువాత వారి బంధుమిత్రలకు పంచుతారు ఈ పండుగకి అత్తవారింటి నుంచి కూతుళ్ళు తమ ఇంటికి వచ్చి ఎంతో ఘనంగా జమ్మి ఇస్తూ, ఆలాయ్ బలాయ్‌లు ఇచ్చుకుంటారు. రావణసుడిని తయారుచేసి కాలుస్తారు. కొందరు మేకలు కూడ కోస్తారు. అలా ఆ దసర పండుగ ముగుస్తుంది.

ఈ పండుగ ముఖ్యంగా అబ్బాయిలు బాగా జరుపుకుంటారు. ఎందుకంటే పూర్వం పాండవులు జమ్మిచెట్టు దగ్గర ఆయుధాలు తీసుకురావడానికి వెళ్ళేవారు అందుకే ఈ పండగరోజు జమ్మి తీసుకురావడానికి మగవాళ్ళు వెళ్తారు. కాబట్టి ఈ పండుగని మగవాళ్ళకి ముఖ్యమైన పండగ.

దసర పండగ రెండురోజుల ముందు రమ తన భర్త, పిల్లలు ఉత్సహంగా పోచమ్మ ఇంటికి వెళ్తారు. అలాగే రాజేశ్వరి, ఎల్లవ్వ, గంగా వీరందరు కూడా వస్తుంటారు. (ఎల్లవ్వకి తన మేనబావాతో పెళ్ళి జరుగుతుంది. గంగకి ఒక మంచి అబ్బాయిని చూసి పెళ్ళి చేశారు. అలా ఇద్దరి పెళ్ళికూడా పోచమ్మ చేసింది.) వారు కూడా దసర పండుగకు వచ్చారు. చెన్నై నుంచి రాజు కూడా వస్తాడు. అందరు కలిసి పండుగ రోజు ఇంటిని, ఇంటి ప్రక్కన ఉన్న గుడిని అలంకరించి మేకలను కోసి వంటలు చేసుకొని ఒక్కదగ్గర కూర్చొని తిని, ఆడి పాడి సంతోషంగా పండగని చాలా ఘనంగాచేసుకున్నారు. ఇదంతా చూసిన పోచమ్మ మొహం వెలిగిపోయింది. పండగ తరువాతి రోజు ఎవరింటికి వారు వెళ్ళిపోయారు.



ఇలా ఆ సంవత్సరం చాలా సంతోషంగా ఉన్నారందరు. రమ కూడా పిల్లలు పుట్టిన తరువాత అందరు ఆమెని బాగానే చూసుకున్నారు. రమ భర్త తరువాతి సంవత్సరంలో వేరే ఇల్లు కట్టాడు. తన ఇంటికి తానే డిజైన్లు వేసుకున్నాడు. ఆ ఇంటికి రమ చెల్లెలు (ఎల్లవ్వ, గంగా) సహాయం చేశారు. అలా ఇల్లు పూర్తయింది. నలుగురు అన్నదమ్ములు వేరు వేరు ఇల్లు కట్టుకున్నారు.



పిల్లలు పెరుగుతున్నారు, ఖర్చులు పెరుగుతున్నాయి. అప్పుడే రమ భర్త తాగుడుకి బానిసయ్యాడు.

ఎందుకు? ఇంతలా తాగుతున్నారని రమ ప్రశ్నిస్తే కొట్టేవాడు, పిల్లల గురించి ఆలోచించండి, తాగితే మీ ఆరోగ్యం చెడిపోతుంది అని ఎంత చెప్పినా వినేవాడు కాదు. రమకి ఏం చేయ్యాలో, ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాక తనలో తానే కృంగిపోయేది. ఇలా పనిచేయక చేసిన పని డబ్బులను తాగడానికి ఖర్చుపెట్టేవాడు. ఎవరైనా ఇంటికి వస్తే వారికి కూడా తాగిపించడానికి ఖర్చుపెట్టేవాడు. ఇంట్లో ఉన్నవారికి డబ్బులు ఇచ్చేవాడు కాదు. ఇదంతా చూసి ఏం చెయ్యాలో అర్థంకాక రమ పొలం పనికి వెళ్ళడం మొదలుపెట్టింది. తన భర్తకి తెలియకుండా బీడీలు చేసేది. వాటితో ఇంటికి సరుకులు తెచ్చేది.

తను ఈ పనులు చేస్తున్నప్పుడు ఇలా అనుకుంది. 'నా భర్త పనిచేసిన డబ్బులు తాగడానికే సరిపోతున్నాయి, నేను ఈ పనులు చేసుకుంటూ, ఇంటినీ, పిల్లల్నీ చూసుకోవాలి' అని అనుకున్నది. రమ తన కొడుకుని (మోహన్) చదువుకున్న బడిలోనే కూతుర్ని కూడా చేర్పించింది. ఫీజు రమనే కట్టేది. అప్పుడప్పుడు తన భర్త ఇచ్చేవాడు. ఇవ్వనప్పుడు రమనే కట్టేది.

ఒకరోజు రమ భర్త పనిమీద ఉన్నప్పుడు కళ్ళు తిరిగిపడిపోయాడు. అతనిని వెంటనే హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళారు. అతనితో ఉన్న పనివారు ఆ విషయం తెలిసిన రమ తన మరిది (నరేందర్) హాస్పిటల్‌కి వెళ్ళారు. 'ఏమైంది డాక్టర్? మా అన్నయ్యకి అని అడిగాడు.' అక్కడే రమ కూడా ఉంది. అతనికి బి.పి., షుగర్ ఎక్కువైంది, అందుకే పడిపోయారు. తాగడం అలవాటుందా? అవును డాక్టర్, ఈ మధ్యనే తాగుతున్నాడు. ఎంత చెప్పినా వినటం లేదు, అని చెప్పారు. అప్పుడు డాక్టర్ వారితో ఇలా అన్నాడు. బానిసైన వాళ్ళు ఒకేసారి మానలేరు, కాబట్టి రోజు చిన్న గ్లాసు తాగాలి, అలా మీరే చెయ్యాలి అని చెప్పి మందులు రాసి పంపించారు. ఈ విషయం రమ తన భర్తతో చెప్తుంది, అతను అప్పటినుంచి కొంచెం కొంచెం తాగుతున్నాడు.

Mounika Sikoti

పాపకి ఐదు సంవత్సరాలు, పుట్టెంట్రుకలు తీద్దాం అని అనుకున్నారు, కానీ! అప్పటికే రమ అత్తయ్య చనిపోయింది. అలా ఆ పని పూర్తికాలేదు. ఇప్పుడు వెంట్రుకలు తీయలేము, పాపకి తొమ్మిది సంవత్సరాలు వచ్చాక తీద్దాము, అని అనుకున్నారు. అలా పాపకి తొమ్మిది సంవత్సరాల వయసు వచ్చింది. ఇప్పుడు తీద్దాం మళ్ళీ తీయలేము, అని రమ, తన భర్త అనుకొని ముందుగా బాసరకి వెళ్ళి స్నానం చేసి తెప్ప విడిచి తరువాత వెంట్రుకలు తీద్దాం అని అనుకొని బాసరకి వెళ్తారు. వారితో రమ పెద్ద ఆడపడుచు (ఇంద్రమ్మ) కూడా వెళ్తుంది.



అలా శుక్రవారం రోజు పాపకి దర్గా, పుట్ట దగ్గర ఎక్కడైతే మొక్కితే పుట్టారో అక్కడే పాపకి వెంట్రుకలు తీశారు.





రమ ఆడపడుచులందరూ కలిసి పాపకి (మౌనికకి) బంగారు కమ్మలు బహుమతిగా ఇచ్చారు.

మహాశివరాత్రి పండుగ :

మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగ. ఈ పండగ " మాఘ బహుళ" చతుర్థశి రోజున జరుపుకుంటారు. ఇది "శివ పార్వతులు వివాహం చేసుకున్న రోజు" ఈ రోజు శివుడుతాండవం చేస్తాడు. హిందువుల క్యాలెండర్‌లో ప్రతినెలలో వచ్చే శివరాత్రి మాసశివరాత్రి అంటారు. కాని ! శీతకాలం చివరిలో వేసవి కాలం ముందు వచ్చే మాఘ బహుళ చతుర్థశి రోజున  అంటే ఫిబ్రవరి లేదా మార్చి మాసంలో జరుపుకునే పండగను మహాశివరాత్రి అంటారు.

ఈ పండుగ ప్రాముఖ్యత శివుడు ఈ రోజు లింగాకారంలో ఆవిర్భవించాడని శివపురాణంలో ఉంది. ఈ పండుగ రోజు ప్రతి ఒక్కరు నిలారంగా ఉపావాసం చేస్తారు. (నిలారం అంటే ఉదయం నుంచి మరుసటి ఉదయం వరకు నిద్రపోకుండా పచ్చిమంచినీళ్ళు త్రాగకుండా ఉండటం).

పూర్వంలో ఈ పండుగ ముందు నుండి ఇంటిని శుభ్రం చేసుకొని, ఇంట్లో ఉన్న  పూజగదిని అలంకరిస్తారు. పండుగ రోజు ఉదయం నుంచి సాయంత్రం పూజ చేసే అంత వరకు పచ్చి మంచి నీళ్ళు కాదు కదా! లాలాజలం (ఉమ్ము) కూడా మింగేవారు కాదు. కాని ఇప్పుడు నీళ్ళు, పాలు త్రాగుతున్నారు. సాయంత్రం పూజ చేసి శివుడికి సగ్గుబియ్యం నైవేద్యం పెట్టి పండ్లుతో ఉపావాసం విడిచేవారు. అలా 12 గంటల వరకు పండ్లు తినేవారు. సాయంత్రం గుడికి వెళ్ళి దేవుడిని దర్శించుకునే వారు. రాత్రాంతా మేలుకొని అందరు కుటుంబసభ్యులతో ఆటలు ఆడుతూ, పాటలు పాడేవారు. నాటకాలు వేసి శివపురాణం చెప్పుకునే వారు. ఇలా తెల్లవారే వరకు పడుకొకుండా జాగారం ఉండేవారు. మరుసటి రోజు ఐదురకాల కూరగాయలు తెచ్చి వంటలు చేసి దేవుడికి నైవేద్యం పెట్టి ఉపవాసం విరమించుకునేవారు. అలా ఈ శివరాత్రి పండుగ ముగుస్తుంది.

ఒకరోజు ఊహించని సంఘటన జరిగింది. అశోక్ శివరాత్రి పండగ ముందురోజు బాగా తాగి రమని కొట్టాడు. ఆ తాగిన మత్తులో చంపడానికి కూడా వెనకాడలేదు. అప్పుడే బయట నుంచి వచ్చిన ఇంటిపక్కన అబ్బాయి అతనిని ఆపి రమని కాపాడారు. ఆలస్యం అయితే రమ చనిపోయేది. ఇంకోసారి తాగి రోడ్డుమీద పడిపోయాడు. తెలిసినవారు చూసి తీసుకొనివచ్చారు. ఇంటికి ఇలానే తాగి వచ్చి రమని చాలా కొట్టేవాడు. పక్కింటివాళ్ళు వచ్చి అడిగితే కొట్టడం మానేవాడు. ఇలా ఎంత కొట్టినా మౌనంగానే భరించేది, ఎదురు మాట్లాడేది కాదు.

ఇంటికి వచ్చిన ఆడపడుచులను ఇబ్బంది పెట్టకుండా చూసుకునేది. గయ్యాళి తనం వల్లనే వాళ్ళ మా అన్నయ్య తాగుబోతయ్యాడని అనుకున్నారు. అయిన కూడా రమ పట్టించుకునేది కాదని అనుకునేవాళ్ళు. రమతో ఒకలాగా, తను వెళ్ళాక ఇంకోలాగా మాట్లాడుకునేవాళ్ళు. వారిలాగానే ఆడపడుచు పిల్లలు కూడా తప్పుగానే అనుకునేవాళ్ళు. అయినా తను పట్టించుకునేది కాదు.

కాని తన ఆడపడుచులు ఇబ్బంది పెట్టిన విషయాలను కానీ, వారి గురించి చెడుగా చెప్పడం కానీ ఏరోజు రమ తన పిల్లలతో చెప్పలేదు.

**రాఖీ పండగ**

ఈ పండుగని శ్రావణ మాసం పౌర్ణమి రోజున జరపుకుంటారు. రాఖీ రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండగను కొన్ని ప్రాంతాలల్లో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పౌర్ణమి, రాఖీ పౌర్ణమి అని పిలుస్తారు.

ఈ పండుగకి ప్రతి ఒక్క ఆడపిల్ల అత్తారింటి నుంచి పుట్టింటికి వచ్చి తన అన్నదమ్మళ్ళకి "నీకు నేను, నాకు నువ్వు ఎప్పుడు రక్షగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని చేతికి రాఖీ కడుతుంది." అన్నదమ్ముళ్ళు అక్కచెల్లెల కాళ్ళు మొక్కుతునప్పుడు 'ఎల్లప్పుడు నా ప్రేమను మీకు అందిస్తూ సుఖంగా పిల్లాపాపలతో ఉండాలని అక్షింతలు వేసి దీవిస్తారు'. రాఖీ పండగ అంటే ఇల్లంతా సంబరంగా ఉంటుంది. అలానే ఆ పండుగకి రమ ఆడపడుచులు వచ్చారు. మొదట రమ భర్తకి రాఖీ కట్టేవారందరు అతను రెండోవాడైనా అన్ని బరువు బాధ్యతలను తీసుకునేవాడు. అర్థం చేసుకునేవాడు. కాబట్టి మొదట అశోక్‌కి కట్టేవారు. వాళ్ళ రాకతో ఇల్లంత సందడిగా ఉండేది. ఇంటికి పెద్దదైన ఇంద్రమ్మకి తన తమ్ముడంటే చాలా ఇష్టం. వారానికి ఒక్కసారి వచ్చి చూసిపోయేది. తన పిల్లలకు కూడా తన మామయ్య అంటే చాలా ఇష్టం. ఇంటికి రండి అని, ఇంటికి రండి ఎప్పుడు ఫోన్ చేసి పిలిపించేవారు. అప్పుడప్పుడు అతను అక్కడే ఉండేవాడు.

ఇలానే రోజులు గడిచాయి. ఒకసారి రమ భర్త ప్రాణాలుపోయే పరిస్థితి వచ్చింది. అది ఏమిటంటే, రమ మరియు చిన్న మరిది భార్య చుట్టాల పెళ్ళికి వెళ్ళారు. అక్కడ బాగా తాగి రోడ్డుమీద పడిపోయాడు. ఆ విషయం రమకి తెలీదు. ఇంటికి వెళ్ళాడనుకొని తను ఇంటికి వెళ్ళింది. అక్కడ తన భర్త లేడు ఏమైంది? అని ఫోన్ చేసింది. ఫోన్ కలవలేదు. అప్పటికి తెలిసిన వ్యక్తి ఇంటికి తీసుకొని రావడం చూసి జరిగింది కనుక్కుంది.

తన భర్తని ఇంట్లోకి తీసుకొని వెళ్ళి స్నానం చేయించి పడుకోబెట్టింది. పిల్లలను తను పెద్ద ఆడపడుచు దగ్గర వదిలి భర్త కోసం వచ్చి అతని దగ్గరే ఉండిపోయింది.

రమ కొడుకు ఏడవ తరగతి అయిపోయిన తరువాత వేరే బడిలో వేసింది. అతను అక్కడ బాగానే చదువుతున్నాడు. ఆ బడిలో రెండవ స్థానంలో నిలిచాడు. తరువాత పాలిటెక్నిక్‌లో సీటు కూడా సాధించాడు. చక్కగా కామారెడ్డికి వెళ్ళి వస్తూ ఉండేవాడు.

కూతురు నాలుగవ తరగతి అయిపోయింది. ఫీజు కట్టడం చాలా ఇబ్బందిగా ఉండేది రమకి. ప్రభుత్వ పాఠశాలలో వేద్దామనుకుంది. ఇంటి దగ్గర అలాంటి బడులులేవు. దూరంగా ఒకటి ఉంది కానీ అక్కడికి వెళ్ళేదారిలో పిల్లలపై కిడ్నాప్, రేప్‌లు బాగా జరుగుతాయనే విషయం తెలిసి చేర్పించలేదు. అప్పుడే తనకి అమ్మ వాళ్ళు గుర్తువచ్చారు. తన భర్తతో మాట్లాడి వాళ్ళ అమ్మ ఊరిలోనే ఐదవ తరగతిలో చేర్పించారు.

రమ కూతురికి సరస్వతి (రమ చిన్న చెల్లి) అంటే ప్రేమ, భయం. తన భయంతో చదవడం మొదలుపెట్టింది. రమ దగ్గర ఉన్నప్పుడు చదివేదికాదు. మౌనిక ఏది చెపితే రమ అశోక్ నమ్మేవారు. అలా రమ కూతురు చదివేది కాదు. ప్రతీ ఎండాకాలం సెలవులకు రమ కూతురిని, కొడుకుని తన తల్లిగారింటికి పంపించేది. అలా ప్రతి ఎండాకాలం సెలవులకు పంపించేది, వారు కూడా తల్లిదండ్రులను వదిలి చక్కగా ఉండేవారు.

రమ తన కూతురు మౌనికని ఆ బడిలో చేర్పించకముందు ఒక సంఘటన జరిగింది. అది రమ తనపాప, భర్త కలిసి రమ తల్లిగారింటికి వెళ్ళారు. అక్కడే రమ తన కూతుర్ని వదిలి తను, తనభర్త ఇద్దరు వెళ్ళారు. పాపకి అలవాటు కాబట్టి ఏడ్వలేదు. రమభర్త పాపని వదిలి ఉండలేక మరుసటిరోజు అక్కడికి వెళ్ళి పాపని ఇంటికి తెచ్చుకున్నాడు. అలా ఎందుకు చేశారు, మీ అనుమతి అడిగి పాపని అక్కడ ఉంచాను, మళ్ళీ మీరెందుకు వెళ్ళారు అని అడిగింది రమ. అప్పుడు రమ భర్త తనతో 'బాయి' పాపని చూడకుండ ఉండలేకపోయాను. పాప వెళ్ళాక అమ్మ బాగా గుర్తుకువచ్చింది. అమ్మ చనిపోయిన నా కూతురిలో చూసుకుంటున్నాను, కాబట్టి ఉండలేక వెళ్ళాల్సి వచ్చింది, అని చెప్పి పనికి వెళ్ళాడు.

రమ భర్తకి షుగర్ కాబట్టి ప్రొద్దున, రాత్రికి జొన్నరొట్టె, మధ్యాహ్నం అన్నం తినేవాడు. అందుకే రమ ఎవరింటికి వెళ్ళేది కాదు. వెళ్ళినా వెంటనే వచ్చేది. రమ తన కూతుర్ని తన తల్లిగారింటి దగ్గర చేర్పించాలి అని ఆలోచన వచ్చినప్పుడు భర్తని అడిగింది, ఒప్పుకున్నాడు. ఇక్కడ ఉంటే గారాబంతో చదవడం లేదు, అక్కడుంటే మరదలు భయంతో అయినా చదువుతుందని రమ చేసిన ఆలోచనని సమర్థించాడు.

పాప చక్కగా చదువుతుంది. రాఖీ పండగ వుందని, రమ భర్త వచ్చి తీసుకొని వెళ్ళాడు. ఎప్పటిలాగానే అందరు వచ్చారు. రమ కొడుకు (మోహన్) చెల్లికోసం వెండి కమ్మలు, హేర్ బ్యాండ్, నేల్ పాలిష్, బొమ్మ, గాజులు, లిప్‌స్టిక్, క్లిప్స్ ఇలాంటివి రాఖీ పండగ బహుమతులు ఇచ్చాడు. అది చూసి రమ, తన కూతురు, ఆడపడుచులు, భర్త సంతోషపడ్డారు. ఎప్పుడు ఇలానే ఉండాలి అని మనసులో అనుకున్నారు. రమకొడుకు కూడా చెల్లిని బాగా చూసుకునేవాడు. ఏడిపించేవాడు కూడా, ఎప్పుడు ఇద్దరూ కొట్టుకుంటూ ఇల్లంతా సందడిగా ఉండేది. రమ కూతుర్ని తన తల్లిగారింటికి పంపించడం వల్ల ఆ సందడి లేదు.

రమ భర్తకి కంటి ఆపరేషన్ అయ్యింది. రమకి కష్టాలు మొదలయ్యాయి. అప్పు చేసి ఆపరేషన్ చేయించారు. రమ తన భర్తని చాలా జాగ్రత్తగా చూసుకునేది.

దసరా పండగ కొన్ని రోజుల ముందు రమ, సరస్వతికి ఫోన్ చేసి, 'బావకి క్యాన్సర్ గడ్డలు అయ్యాయి, హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కి తీసుకొని వెళ్తున్నాము. తోడుగా నువ్వు రావా? సరు' అని ఫోన్ చేసింది. అప్పుడు తన చెల్లి నాకు వీలు కాదక్క, గంగని పంపిస్తా, అని గంగకి ఫోన్ చేసి పంపించింది. వారందరు కలిసి వెళ్ళారు. వారికి అక్కడ కొత్త, తెలిసినవాళ్ళు ఎవరు లేరని అనుకున్నారు, కానీ రమకి తెలీదు తన చిన్నత్తమ్మ అక్కడే ఉంటుందని. రమ బావ కొడుకు ద్వారా వారి చిన్నత్తమ్మ గురించి తెలిసింది. వారి కొడుకు వారికి ఉండడానికి ఇల్లిచ్చి దగ్గరుండి ఆపరేషన్ చేయించారు. అలా ఆపరేషన్ బాగా జరిగింది, నెల గడిచింది. రమ చాలా చిక్కిపోయింది. తన భర్తకి సేవలు చేసి, గుర్తుపట్టనంతగా మారిపోయింది. అప్పటికే రమ కొడుకు ఫ్రెండ్, ఇంటికి వెళ్ళాడు. రమనే తన భర్తకి కావలసిన సేవలు చేసేది.

అశోక్‌ని పలకరించడానికి అందరు వచ్చారు. దీపావళి పండగ ముందురోజు రమ చెల్లెలు (సరు, ఎల్లవ్వ) ఇద్దరు కలిసి తన కూతురుని తీసుకొని వచ్చారు.

**దీపావళి పండుగ :**

దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ ఇంట్లోని ప్రతికూల శక్తులను తోలగించి నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగ. హిందువులతో పాటు జైనులు బౌద్ధులు, సిక్కులు, ఇతర మతస్తులు, ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినమే దీపావళి. ఆశ్వీయుజ బహుళ అమావాస్య రోజు ఈ పండుగ జరుపుకుంటారు.

రామాయణంలోనూ దీపావళి ప్రస్తావన ఉంది. పూరాణ కథనం ప్రకారం భూదేవి , వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వరగర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలు పట్టి పీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు, శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన (శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా ఆవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేశాడు. నరకాసుర సంహారంతో అందరూ ఆనందంగా పండుగ చేసుకున్నారు. చతుర్ధశి నాడు నరకుడు మరణించగా, ఆ తర్వాత రోజు దీపాలు వెలిగించి, సంబరాలు చేసుకున్నారు. దీపావళి అంటే 'దీపాల వరుస' అని అర్థం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని ఊదు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్వీయుజ మహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు.... కార్తీక శుద్ధ విది 'భగీనీహస్త భోజనం'తో ముగుస్తుంది. ఇంట్లో ఆడపిల్లలు ఉంటే అందంగా బొమ్మరిల్లు కట్టి, అందులో లక్ష్మీదేవి విగ్రహాన్ని పెట్టి చుట్టూ దీపాలతో వెలిగిస్తారు. అలా ఘనంగా పూజ చేసి, టపాసులు కాల్చి, నోటిని తీపి చేసుకుంటారు. అలా పండగ ముగుస్తుంది.

Mounika Sikoti

రమకూడ ప్రతి దీపావళి పండగకి అందంగా పెద్దగా బొమ్మరిల్లు కట్టి ఘనంగా పూజలు చేసేది. కాని అశోక్ ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఈసారి బొమ్మరిల్లు కట్టలేదు.

పాపని చూడగానే అశోక్‌కి అమ్మ గుర్తుకు వచ్చింది, తన అమ్మ తనకోసం వచ్చిందని కన్నీళ్ళు పెట్టుకున్నాడు. కానీ, రమ కూతురు డాడిని చూసి భయపడింది. తన దగ్గరికి వెళ్ళలేదు. రమ దగ్గరికి వెళ్ళింది. తర్వాత రమ చెల్లెలు పలకరించి ఇంటికి వెళ్ళారు. తను భర్తకోసం తినడానికి, తాగడానికి ఏమైనా తెద్దాం అని దుకాణానికి వెళ్ళింది. తన భర్త చాలా బక్కగయ్యాడు. తను బయటికి వెళ్ళాలన్నా, ఏదైనా కావాలన్నా, తేవాలన్నా ఇంకొకరి సహాయం కావాలి. అలాంటి పరిస్థితిలో ఉన్నాడు, అప్పటికే అతనికి విరోచనాలయ్యాయి. ఏం తినటం లేదు, తాగటం లేదు, ఏం చెయ్యాలో అర్థం కాలేదు రమకి. పాలు షాబుదానో తాగిద్దామని తెచ్చింది, 'షాబుదాను' చేసి తాగిపిచ్చింది.

ప్రతి పండగకి రమ తన కూతురుకి గోరింటాకు పెట్టిస్తుంది. అలానే ఈ పండుగకు కూడా పెట్టిపించింది. తరువాత పాలు తాగించి తన భర్తని పడుకోబెట్టింది. తన కోడలు, మరిది భార్య వచ్చి రమతో మాట్లాడుతున్నప్పుడు మామ మామ అంటూ అశోక్‌ని లేపింది. అతను లేవటం లేదు. ఏమైంది అని కూతురు కూడా డాడీ డాడీ లెగు లెగు డాడీ... అమ్మ పిలుస్తుంది. అని లేపింది, అప్పటికే చనిపోయాడు రమభర్త. రమ మరిది అందరికి ఫోన్ చేసి ఈ విషయం చెప్పాడు. రమ కూతురు తన పిన్నికి ఫోన్ చేసి డాడీ లేస్తలేదు మీరు రండి పిన్ని, అంటూ ఏడుస్తూ చెప్పింది.

ఈ విషయం తెలిసిన కొడుకు గుండె పగిలినట్లైంది, డాడీ అంటూ బయట నుంచి ఇంట్లో ఉన్న అశోక్ కాళ్ళమీద పడి సముద్రం ఉప్పొంగినట్లు ఏడ్చాడు. అశోక్‌ని చూడడానికి చాలా మంది వచ్చారు. ఇల్లంతా నిండిపోయారు. ఎవరికి ఏ హాని చేయ్యని మనిషి అంటూ అందరు ఏడ్చారు. అశోక్ చనిపోయాడన్న విష యం తెలిసిన అశోక్ చెల్లెలు కూడా గుండె పగిలేలా అతని మీద పడి అన్న.. అన్న.. లే అంటూ బోరుగా ఏడ్చారు. అలా చెయ్యవలసిన కార్యక్రమాలు చేసి ఎవరింటికి వారు వెళ్ళిపోయారు.

అశోక్ తాగిన సరే కాని అప్పులు చెయ్యలేదు, బాకీలు పెట్టలేదు. తన హాస్పిటల్ ఖర్చుల కోసం లోన్ తీశారు. ఆ డబ్బులు కట్టడానికి ఒక్కదానికి ఇబ్బందిగా ఉందని, కొడుకు వాటర్ ప్లాంట్‌లో చేరాడు. అలా ఆ లోన్ డబ్బులు ఇద్దరు కలిసి కట్టేశారు.

రాఖీ పండగ వచ్చింది, ఎప్పటిలాగే అందరు వచ్చి రమ భర్త ఫోటోకి రాఖీ కట్టారు. రమ తన భర్తకు బదులుగా తానే రాఖీ కానుక ఇచ్చింది.



తన అన్నలేకున్నా అందరు వచ్చి రాఖీని ఫోటోకి కట్టి ఏడ్చి వెళ్ళేవారు. రమ భర్త దీపావళి ముందురోజు చనిపోయాడు. తరువాతి రోజు అమావాస్య. రమ, తన కొడుకు, అమావాస్య ముందురోజు కానీ, అమావాస్య రోజుకానీ, అనారోగ్యానికి గురయ్యేవాళ్ళు.

శివరాత్రి పండగ వచ్చింది. రమ తన ఇంటికి వెళ్ళింది. ఆమెని చూసి అందరు ఆశ్చర్యపోయారు! ఏమైంది నీకు? ఇలా అయ్యావు అని దర్గ దగ్గరకు తీసుకొని వెళ్ళింది పోచమ్మ. అక్కడ రమని చూసి దేవుడు ఈమెకి చేతబడి చేశారు, అందుకే ఇలా ఉంది అని చెప్పి తాయత్తు, నిమ్మకాయలు ఇచ్చాడు. నిమ్మకాయలను స్నానం చేసేముందు దిష్టితీసి, స్నానం చేపించండి, అలా అయితే మీ అమ్మాయి మూడురోజులలో కోలుకుంటుంది అని చెప్తాడు. అలానే చేస్తారు, రమ తల్లి, చెల్లి. మూడురోజులలో రమ కోలుకుంటుంది. కొడుకుకి కూడా అలానే అవుతుంది. అతనికి కూడా రమకి చెప్పినట్టు చేస్తే అతను కూడా మూడురోజులలో కోలుకుంటాడని వాళ్ళు నమ్మి అలానే చేశారు.

సంవత్సరం తరువాత, రమకు కొడుకు ప్రేమ విషయం తెలిసి, ఆ విషయం తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్తుంది. ఆ అమ్మాయి కుటుంబం వాళ్ళు కూడా వస్తారు.

రెండు కుటుంబాల వాళ్ళు అందరు కలిసి వారిద్దరి ప్రేమను ఒప్పుకొని పెళ్ళి చేశారు.



Mounika Sikoti

అమ్మాయి పేరు రమ్య, ఊరు వన్నెల్ .కె., అమ్మ, నాన్న, తమ్ముడు, సొంత ఇల్లుంది. అలా మోహన్ రమ్యల వివాహం 04-05-2015 జరిగింది. పెళ్ళైన సంవత్సరానికి 29-08-2016 కొడుకు పుట్టాడు.



రమ కూతురు డాడీ వస్తున్నాడని సంతోషంతో తన డాడీపేరు కలిసేటట్టు 'అశ్విన్' అని పేరు పెట్టారు. బాబు పుట్టిన తరువాత అందరు ఒకే దగ్గర ఉన్నారు. రమని, తన కూతురిని బాగానే చూసుకున్నారిద్దరు.

రమ కోడలు రమ్య, మౌనికని సొంత చెల్లిలా, కూతురుగా చూసుకునేది. మౌనిక కూడా ఏ సమస్య వచ్చినా తన వదినతో చెప్పుకునేది. ప్రతి పండగకు రమ కొడుకు, కోడలు, ఇద్దరు కలిసి తన కూతుర్ని ఇంటికి తీసుకొని వచ్చే వాళ్ళు. అలా ప్రతి పండగను సంతోషంగా జరుపుకునేవాళ్ళు. ఇలా ఉన్న కుటుంబంలో చిన్న చిన్న గొడవలు మొదలయ్యాయి. అలా ఎక్కువ అయ్యి తగ్గాయి, రమకి శుభ్రంగా ఉండడం ఇష్టం, చేసిన పని శుభ్రంగా ఉండాలి, కానీ తన కోడలు అలా చేసేదికాదు. అలా గొడవలు మొదలయ్యాయి. తరువాత సర్దుకున్నారు. రమ కోడలు తప్పు తెలుసుకొని సరిగ్గా మసులుకుంది.

అలానే సంవత్సరం గడిచింది. రమ కొడుకు, వాళ్ళు ఉండే గల్లీలో వినాయకుడిని పెట్టారు.

**వినాయక చవితి పండుగ :**

భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరెజునే వినాయక చవితిని తొలిపండుగ జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్నం శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. వినాయక చవతి రోజు ప్రాత: కలమే లేచి ఇంటిని శుభ్రం చేసి, తర్వాత తలంటు స్నానం చేసి ఉతికిన వస్త్రాలను ధరిస్తారు. మామిడాకులు తోరణాలు కట్టి, ఇంటిని అలంకరిస్తారు. ఓ పీటకు పసుపు రాసి ఇంటికి ఈశాన్య భాగంలో లేదా ఉత్తర దిక్కులో ఉంచుతారు. ఓ పళ్లెంలో బియ్యంవేసి వాటిపై తమలపాకులు పెట్టుకోవాలి. అగరవత్తులు వెలిగించి దీపారాధన చేస్తారు. ఆసనంపై ఇనాయక ప్రతిమను ఉంచి. పాలవెల్లికి పసుపు రాసి, కుంకుమతో బొట్టు పెట్టి విగ్రహం తలపైకి వచ్చేలా దాన్ని వేలాడదీయాలి దీనిపై పత్రి వేసి నలువైపులా మొక్కజొన్న పొత్తులు, పండ్లతో అలంకరించాలి. ఉండ్రాళ్లు, కుడుములు, పాయసం, గారెలు, పులిహోర, మోదకలు, జిల్లెడు కాయలు మొదలైన పిండివంటలు సిద్ధం చేసుకొని, రాగి లేదా ఇత్తడి పాత్రను తీసుకుని పసుపు రాసి అందులో నీళ్లు పోసిపైన టెంకాయ, జాకెట్ క్లాత్ ఉంచి కలశం ఏర్పాటు చేస్తారు.

పూజకు కావల్సిన సామాగ్రి :

పసుపు, కుంకుమ, గంధం, అగరవత్తులు, కర్పూరం, తమలపాకులు, పూలు, అరటిపండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, తోరం, కుందులు, నెయ్యి, నూనె, వత్తులు, 21 రకాల పత్రి ఉద్ధరణ, నైవేద్యాలు. ఈ పండుగను 9 రోజులు లేదా 11 రోజులు జరుపుకుంటారు. చివరి రోజు వినాయకుడిని మంగళహారతులతో ఘనంగా ఊరేగింపుతో నిమర్జనానికి తీసుకువెళ్ళి, గంగాలో నిమర్జనం చేస్తారు.

Mounika Sikoti

ఆరోజే రమకి మౌనిక పెద్దమనిషి అయ్యింది. తీసుకొని వెళ్ళు అక్క అని సరు ఫోన్ చేసి చెప్పింది. ఆ విషయం తెలిసిన రమ వెంటనే తన చిన్న తోటి కోడలు (స్వప్న)ని తీసుకొని వెళ్ళి కూతుర్ని ఇంటికి తీసుకొని వచ్చింది. ఈ విషయం తన కుటుంబ సభ్యులందరికి చెప్పింది, వారందరు కూడా వచ్చారు. మోహన్, పవన్ (రమ తోటి కోడలు కొడుకు) ఇద్దరు రమతో ఇలా అంటారు. అమ్మా! చిన్నమ్మ చెల్లి ఫంక్షన్ చాలా పెద్దగా చేద్దామని చెప్పి చాలా ఘనంగా పెద్దగా చేశారు. ఫంక్షన్ జరిగిన కొన్ని రోజులకు పవన్ యాక్సిడెంట్‌లో చనిపోయాడు.

తరువాత సంవత్సరంలో సరు రాజు పెళ్ళి తేదీలు తీశారు. ముందుగా సరు 08-03-2018 రోజున ఘనంగా పెళ్ళి చేస్తారు. తరువాత నెలలో 11-04-2018 రోజున రాజు పెళ్ళి ఘనంగా చేశారు. రమ చెల్లి భర్త (సతీష్) దుబాయికి వెళ్ళవలసి వచ్చింది. కానీ, అతనికి భార్యని ఇంట్లో ఒక్కదానిని ఉంచడం ఇష్టం లేదు.

తనని తనతో తీసుకొని వెళ్దామనుకున్నా పాస్‌బుక్ రావడానికి సమయం పడుతుంది. కానీ అతనికి అంత సమయం లేదు. ఇంట్లో అమ్మా, నాన్న కూడా లేరు. (సతీష్ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయాడు) ఏం చెయ్యాలి? అని ఆలోచిస్తున్నప్పుడు అప్పుడే రమ గుర్తుకు వచ్చింది. నా భార్య అక్క నిజామాబాద్‌లో ఉంటుంది. అక్కడ ఆమె చూసుకుంటుంది కదా! అప్పుడు నాకు ఏ దిగులు ఉండదని, తన భార్యతో ఈ విషయం చెప్పి, రమతో కూడా దీని గురించి చెప్తారు. రమ కూడా సంతోషంగా ఒప్పుకుంటుంది.

అతను మంచిరోజు చూసి దుబాయికి వెళ్దామనుకొని, రమ సహాయంతో పంతులు దగ్గరికి ఇద్దరు వెళ్తారు. ఆ పంతులు వారి జాతకం చూసి ఒక తేదీని నిర్ణయిస్తాడు. ఆ తేదీని వారు ఒప్పుకుంటారు. అక్కడ ఉన్న పంతులు మాకు పనిచేయడానికి ఒక మనిషి కావాలి, మీకు తెలిసిన వారుంటే చెప్పండి అని రమని అడిగారు. అప్పుడు రమ నేను చేస్తాను, మీ ఇంట్లో పని. నాకు కూడా ఏ పనిలేదు, మీ పనిచేస్తాను అని వారితో అంటుంది. ఈ మాటలు విన్న పంతులు భార్య వద్దు! మీరు మా స్టూడెంట్ అమ్మ! మీరు ఇక్కడ చేయడం బాగోదు అంటుంది, కానీ రమ పర్వాలేదమ్మ మీరు ఏమనుకోవద్దు నేను చేస్తాను, అని పనిలో చేరింది. ఈ విషయం రమ కూతురికి తెలిసింది. తను రమతో ఎందుకమ్మా ఆ పనిచేస్తున్నావు? పొలం పనికి వెళ్తావు, బీడీలు చేస్తావు. ఇవి ఉండగ ఇంట్లో పనికి ఎందుకు ఒప్పుకున్నావని ప్రశ్నించింది?

అప్పుడు రమ సమాధానం, నాకు పొలం పని సరిగ్గా లేదు, బీడీలు చేసిన డబ్బులు సరిపోవడం లేదు. మన ఇల్లుకోసం లోన్ తీసుకున్నాను. ఆ డబ్బులను కట్టాలంటే ఈ పని అవసరం. అన్నయ్య కూడా నాకు సహాయంగా లేదు కాబట్టి ఈ పనికి ఒప్పుకున్నాను అంటూ సమాధానం ఇస్తుంది.

మౌనిక పదవ తరగతి చదువుతుంది. అప్పుడే రమకి తన తమ్ముడికి గొడవ జరగడంతో తన కూతుర్ని రెండవ చెల్లి దగ్గర ఉంచి చదివించింది. అలా పదవ తరగతి పూర్తిచేసింది. రిజల్ట్ కోసం ఎదురుచూస్తున్నారు రమ తన కూతురు. ఆరోజు రానే వచ్చింది. రమ కూతురి మేడమ్ ఫోన్ చేసి నీకు 8.3 పాయింట్స్ వచ్చాయని చెప్పింది. ఆ విషయం తెలిసి రమ సంతోషించింది. కానీ తన కూతురు బాధపడింది. ఎందుకు బాధపడుతున్నావు, నువ్వు పాస్ అయ్యావు అది చాలు, బాధపడకు అని దగ్గరకు తీసుకొని అన్నం తినిపించింది.

మౌనికకి ఆశ్చర్యం కలిగించే విధంగా తన అన్నయ్య శుభాకాంక్షలు చెల్లెమ్మ, నువ్వు 8.3 పాయింట్స్ తెచ్చుకున్నావు అని ఫోన్‌లో స్టేటస్ పెట్టాడు, అది చూసిన మోహన్ స్నేహితులు తనకి శుభాకాంక్షలు చెప్పారు. అది చూసి మౌనిక సంతోషించింది. ఇంట్లో అందరు పార్టీ చేసుకున్నారు. అలా గడిచిపోయింది ఆరోజు. కొన్ని రోజుల తరువాత ఇంటర్ ఎక్కడ చెయ్యాలి? ఏ గ్రూప్ తీసుకోవాలి? తనకి అర్థం కాలేదు. తన అన్నయ్యని అడిగింది, అతను కూడా ఏం చెప్పలేదు.

అప్పుడే మౌనికి స్కూల్ మేడమ్ ఫోన్ చేసి, 'సోషల్ వెల్ఫేర్' గురించి చెప్పింది. రమ కూడ అక్కడ చేర్పించడానికి ఒప్పుకుంది. మేడమ్ సార్‌తో మాట్లాడి రమ కూతుర్ని చేర్పించారు. ఈ విషయం తన అన్నయ్యకి తెలీదు. ఎందుకలా చేసిందో రమ, తన కూతురికి అర్థం కాలేదు.

మౌనిక రమని అడిగింది ఎందుకమ్మా? అన్నయ్యకి చెప్పకుండా హాస్టల్‌లో వేస్తున్నావు, అన్నయ్యతో కూడా చెప్పాలికదా! అని అడిగింది. అప్పుడు రమ కూతురితో ఇలా అంటుంది, 'మమ్మి!' (రమ కూతుర్ని ముద్దుగా పిలుచుకుంటుంది) అప్పటిలాగా అన్నయ్య లేదు, మార్పు వచ్చింది.

నన్ను కూడా సరిగ్గా పట్టించుకోవడం లేదు. వాడిపని వాడే చేసుకుంటున్నాడు. డబ్బులు కూడా ఇవ్వడం లేదు. వదిన కూడా సరిగ్గా ఉండడం లేదు. నాకు చెప్పకుండా వాళ్ళింటికి వెళ్తుంది. నాకెందుకు చెప్పడం లేదు? అని అడిగితే సమాధానం లేదు. అందుకే వాడికి చెప్పకుండా తీసుకొని వెళ్తున్నాను అని చెప్పింది. మళ్ళీ అన్న నాకు చెప్పకుండా నిర్ణయాలు తీసుకుంటున్నాడు, తెలవకుండా ఆటోకొన్నాడు. బాకీలు కూడా చేస్తున్నాడు, చేసిన బాకీలు కట్టడం లేదు. వద్దు, ఉన్నదాంట్లో సర్దుకో, అని చెప్పినా వినటం లేదు. లేనిదాని కోసం ఆరాటపడుతున్నాడు. నువ్వు కూడా అలా చేస్తావేమోనని నాకు భయం, అందుకే తెలవకుండా నిన్ను హాస్టల్‌లో వేస్తున్నాను అని అంటుంది. రమ కూతురికి మాత్రం ఏదో తెలియని చిన్న బాధ లోపల కలిగింది, అలాగే హాస్టల్‌కి వెళ్ళింది.

నెల తరువాత రెండవ శనివారం రోజున రమ, తన చిన్న చెల్లి సరస్వతి ఇద్దరు కూతురి దగ్గరికి వచ్చారు.

రమ చెల్లి మౌనికతో మీ అన్నయ్యకి ఫిడ్స్ వచ్చింది. ఈ విషయం అమ్మ నీతో చెప్పిందా? అప్పుడు మౌనిక లేదు పిన్ని! చెప్పలేదు, ఏం జరిగింది అన్నయ్యకి? అని ప్రశ్నించింది.

సరస్వతి సమాధానం, 'మీ అన్నయ్య అతని ఫ్రెండ్ ఇంట్లోనే ఉండి ఇద్దరు ఫోన్‌లో గేమ్ ఆడుతున్నారు, హఠాత్తుగా మీ అన్నయ్యకు ఫిడ్స్ వచ్చింది.' అప్పుడు వదిన లేదా? లేదు మీ అన్నయ్య, అతని ఫ్రెండ్ ఇద్దరే ఉన్నారు. వెంటనే అమ్మ, నేను ఇద్దరం కలిసి హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళాము. డబ్బులు లేకపోతే పంతులు వాళ్ళు ఇచ్చారు, అంటూ జరిగిన విషయం చెప్పింది.

రమ కూతురు అన్నయ్యని చూడాలని వుందని వారి మేడమ్ పర్మిషన్ తీసుకొని ఇంటికి వచ్చింది. అన్నయ్యని చూసిన తరువాత తన మనసు కుదుటపరుచుకుంది. కానీ తన అన్నయ్య మాట్లాడి, మాట్లాడనట్టు చేశాడు. తరువాతి రోజు రమ కొడుకు, రమ ఉండే రూమ్‌లో కాకుండా తన రూమ్‌లోకి వెళ్ళాడు. (పెళ్ళి తర్వాత రమ కొడుకు కోడలు పక్క రూమ్‌లో ఉండేవాళ్ళు) అది గమనించిన రమ, కొడుకుని నా రూమ్‌లో విశ్రాంతి తీసుకోమన్నాను కదా! ఈ రూమ్ బాగోలేదు, అని చెప్పింది. అతను పట్టించుకోలేదు. అప్పుడే అతను తింటున్నాడు. తిన్న తరువాత నా రూమ్‌లోకి రా! అని మళ్ళీ చెప్తుంది. అక్కడే ఉండు ఆరోగ్యం కుదుటపడిన తరువాత ఈ రూమ్‌కి రా అని చెప్తుంది. ఆ మాటలు వింటూ, వింటూ కోపం తెచ్చుకొని, తింటున్న ప్లేట్‌ని రమ మీదకి విసిరికొట్టాడు. ఆ బాధను భరించలేక రమ, సరస్వతి దగ్గరికి వెళ్ళి జరిగిందంత చెప్పింది. అదివిన్న రమ చెల్లి, నీ కొడుకుకి కృతజ్ఞత భావంలేదు. వదిలేయ్ అని తనని ఇంట్లోకి తీసుకొని వెళ్ళింది.రమ కూతురు అన్నయ్య మారాడు. ఇంక వాడిప్రేమ నాకు దొరకదు, అనుకొని హాస్టల్‌కి వెళ్ళిపోయింది. బాధలో ఎప్పుడు నాన్న, అన్నయ్య గుర్తుకు వచ్చినప్పుడు డైరీ రాసుకునేది. అన్ని తన డైరీతోనే చెప్పుకునేది.

రమ అప్పటి నుంచి కొడుకు గురించి ఎక్కువగా ఆలోచించేది కాదు. నా కొడుకులేకపోయినా, నా కూతురు ఉంది. తనని బాగా చూసుకుంటా, నాకు ఎవరు సహాయం చేయకపోయినా పర్వాలేదు. నా ప్రాణం ఉన్నంత వరకు నా కూతురు తన కాళ్ళమీద నిల్చునేవరకు కష్టపడత, అలానే కష్టపడేది కూడా.

రమ ప్రతి రెండవ శనివారంలాగానే కూతురి దగ్గరకు వెళ్ళింది. రమ కూతురితో ఇలా చెప్తుంది. మమ్మి! అన్నయ్యని ఇంట్లో నుంచి పంపించేశాను. వాడు ఎనిమిది నెలల కరెంటు బిల్లు కట్టలేదు. వాడు, వాడి భార్య ఇద్దరు ఇంట్లో చీకటిలో ఉండలేక ఎక్కడికో వెళ్ళిపోయారు. నేను అలానే చీకటిలో ఉంటే అలానే చూసారే తప్ప నన్ను వాళ్ళతో తీసుకొని వెళ్ళలేదు, సొంత ఇల్లు ఉందని వాడు నచ్చిన పనులు చేస్తున్నాడు. ఇంకా ఇలానే చూస్తూ ఉంటే ఇల్లు కూడా అమ్మేస్తాడు, కాబట్టి నేను వాడిని ఇంట్లోనుంచి పంపించేశాను, అని జరిగిన విషయం రమ తన కూతురితో చెప్తుంది.

రమ కోపం కొడుకు మీదకాదు, అతను చేసే పనుల మీదనే, అని తన కూతురికి అర్థమైంది. ఒకసారి రమ కొడుకు కోసం నచ్చిన కూర వండుకొని అతని ఇంటికి వెళ్ళింది. రమ కొడుకు పట్టించుకోలేదు. చూసి చూడనట్టు తను ఫోన్‌లో గేమ్ ఆడుతున్నాడు. అది చూసిన రమ వెంటనే అక్కడినుండి వెళ్ళి, తనలో తానే బాధపడింది. ఇంక నా కొడుకు మారాడు, ఫోన్ వల్లనే వాడి ఆరోగ్యం పాడైంది. ఇంకా అలానే చేస్తున్నాడు, ఎంత చెప్పిన వినటం లేదు, వాడే మారాలి.

ఒకరోజు రమ కొడుకు ఫోన్ చేసి రేపు వినాయకచవితి కావలసిన సామాన్లు ఏం కావాలి చెప్పు అమ్మా, అని లిస్ట్ అడిగాడు. రమ తనకు ఎదురుచెప్పకుండా సామాన్ల లిస్ట్ ఇచ్చింది. మరుసటిరోజు రమ, తన కూతురు, కొడుకు కోసం ఎదురుచూశారు. అతను ఎప్పటిలాగే ఇంటికి రాలేదు. ఫోన్ చేస్తే లిఫ్ట్ చెయ్యడం లేదు.

రమ కొడుకు చేస్తున్న పనులు, రమ కుటుంబ సభ్యులకు అర్థమైంది. ఒకప్పుడు కొడుకుని, కోడల్ని ఎందుకు తిట్టేదో, ఇంట్లోనుంచి ఎందుకు పంపించిందో వారికి అర్థమైంది. అందుకే కూతుర్ని కూడా వీళ్ళకి దూరంగా ఉంచింది, అని రమ కుటుంబసభ్యులకు అర్థమైంది. వారు రమ దగ్గరికి వచ్చి వదిన నిన్ను తప్పుగా అర్థం చేసుకున్నాము. కొడుకుని, కోడల్ని ఇంట్లో నుంచి ఎందుకు పంపించావో మాకు ఇప్పుడు అర్థమైంది, అని వారు రమని అర్థం చేసుకున్నారు.

అప్పటినుంచి రమతో మామూలుగా ఉంటున్నారు, కానీ తనకొడుకు అర్థం చేసుకోవటం లేదు. కోడలు కూడా అర్థం చేసుకోవటం లేదు. కానీ రమ తన కోడలి గురించి కూతురుకి గొప్పగానే చెప్పేది.

రమ మనుమడికి ఐదు సంవత్సరాలు, వెంట్రుకలు తియ్యాలి, అని కొడుకుతో చెప్పి చెయ్యవలసిన పనులను చూసుకుంది. వారు ముందుగా బాసరకు వెళ్ళారు.

తరువాత తన ఆడపడుచుని (ఐలమ్మ) పిలిచి కావలసిన పనులను దగ్గరుండి చేసింది. అలా మనుమడి వెంట్రుకలు తీసింది.

ఒకరోజు ఊహించని సంఘటన రమకి ఎదురైంది. అది తన చిన్నమరిది, తోటి కోడలు ఇంటికి వచ్చి పెద్ద గొడవ చేశారు. ఇంట్లో రమ, తన కూతురు ఇద్దరే ఉన్నారు. వారిద్దరు వచ్చి రమ అద్దెకు ఇచ్చిన ఇంటిమీద పడ్డారు. వారిని రమ మరిది, తోటి కోడలు బెదిరించారు. అది గమనించిన రమ వారితో గొడవ పెట్టుకుంది.

రేపు వస్తాము, డబ్బులు కట్టాలి లేదా ఇల్లుని వదిలి వెళ్ళాలి అని రమని బెదిరిస్తారు. అప్పుడు రమ 'నేను డబ్బులు తీసుకోలేదు, ఇంట్లో నుంచి వెళ్ళను. నన్ను నువ్వు మోసం చేశావు, నాతో మీ ఇల్లు అమ్ముతున్నానని సాక్షి సంతకం చేయించుకొని ఇప్పుడు బెదిరిస్తున్నావా?' అని ధైర్యంగా వారితో మాట్లాడుతుంది, వారు వెళ్ళిపోతారు. (అశోక్ పరిస్థితి బాగాలేదని డబ్బులకోసం రమ ఇంటి పేపర్‌లను పవన్‌కి ఇచ్చింది. అతను ఇంటి పేపర్లను తాకట్టు పెట్టి కొన్ని డబ్బులు తెచ్చాడు. తరువాత రమ కష్టపడి ఆ డబ్బులను కట్టింది. కాని పేపర్‌లు పవన్ తేలెదు. రమ అడిగితే, తేస్తా, తేస్తా అని చెప్పి, చివరికి చనిపోయాడు. రమ తోటి కోడలు తన ఇల్లు అమ్మేస్తున్నానని అబద్ధం చెప్పి రమతో సంతకం చేయించుకుంది. రమకి తన ఇంటి పేపర్లు అని తెలియక సంతకం చేసింది. తరువాత కొన్ని రోజులకు రమ మోసపోయిందన్న విషయం తెలుసుకుంది. వారిని అడిగింది. అయిన కుదరలేదు. ఇలా చాలా రోజుల తరువాత రమ ఇంటికి వచ్చి గొడవ చేసింది.)

మరుసటిరోజు రమ తన ఆడపడుచుకి, తనకొడుకుకి, అల్లుడికి, తోటికోడలికి ఫోన్‌చేసి జరిగిన విషయం చెప్తుంది. వారు రమకి ధైర్యం చెప్పి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తారు. వారికి చేతనైనంత సహాయం చేస్తాం అని చెప్తారు. కొన్ని రోజులు గడిచిపోయాయి. తన చిన్నతోటికోడలు, మరిది నుంచి ఏ గొడవలు రాలేదు, రమ తన భర్త పేరుమీద ఉన్న ఇంటి పేపర్లను తనపేరుమీద మార్చాలని అనుకుంది. తన అల్లుడి సహాయం కూడా తీసుకుంది. కానీ రమ కొడుకు నా పేరుమీద చేయించు అమ్మా! అని రమతో గొడవ పెట్టుకున్నాడు.

అప్పుడు రమ తన కొడుకుతో, 'నువ్వు ఇప్పటికే తప్పుదారి వెళ్తున్నావు, అప్పు కూడా చేస్తున్నావు, వద్దని చెప్పినా ఇంకో ఆటో కొన్నావు. మొదటి ఆటోనే మనకు లక్ష్మి ఉండే, నా మాట వినకుండా ఇంకో ఆటో తీసుకొని దానిని నువ్వు చూసుకోకుండా వేరేవాడి చేతిలో పెట్టావు. వాడు నమ్మించి మోసం చేశాడు. నువ్వు ఇప్పుడు బాకీల పాలయ్యావు. ఈ ఇల్లు నీపేరు మీద చేయిస్తే ఏమైనా ఉందా, ఇది కూడా అమ్మేస్తావు, అప్పుడు అందరం రోడ్డుమీద పడాలి, కాబట్టి, నేను ఈ ఇంటిని చెల్లిపేరు మీద లేకుంటే, నా పేరుమీద చేయిస్తాను.' ఇలా రమ తన కొడుకు మొహం మీద చెప్తుంది.

రమ కొడుకు వాటర్‌ప్లాంట్ తరువాత మేస్త్రీ పనికి వెళ్ళేవాడు. ఒకసారి అతని కాళ్ళమీద ఐరన్‌రాడ్ పడడంతో కాళ్ళకి దెబ్బ తగిలింది. ఆ విషయం తెలిసిన రమ చూడడానికి వెళ్తే కొడుకు పలకరించలేదనే బాధను దిగమింగుకొని ఇంటికి వెళ్ళింది. రమకి ఏదైనా కష్టం వచ్చినా, తన కూతురికి కష్టం వచ్చినా తన భర్త చెల్లికొడుకు చూసుకునేవాడు. వారి పంతులు గారి సహాయం కూడా తీసుకునేది రమ.

అలా కూతురుకి ఏ కష్టం రానివ్వకుండా, తండ్రి, తల్లి, అన్న స్థానంలో ఉంటూ ప్రేమ, ధైర్యాన్ని, భరోసాను ఇచ్చేది. ఎప్పుడు కూడా రమ తనకి వచ్చిన సమస్య గురించి కూతురుకి చెప్పేది కాదు. తనలో తానే కుమిలిపోయింది. కూతురిని మహారాణిలా చూడాలనేది తన కోరిక. రమ తన కూతురితో, 'తండ్రి లేడు, అన్న ఉన్నా సహాయం చెయ్యడని, బాధపడకు, మనకు ఎవ్వరు శాశ్వతం కాదు, నువ్వు నీ కాళ్ళమీద నిలబడాలి, అప్పటివరకు నేను నిన్ను ఇబ్బందిపెట్టను, ఏంకావాలన్నా ధైర్యంగా అడుగు, కష్టపడి నేను ఉన్నంత వరకు ఏ లోటు లేకుండా చూసుకుంటా' అని ప్రతీసారి ధైర్యాన్ని తన కూతురిలో నూరిపోసేది.

నువ్వు ఎవ్వరిమీద దిగులు పెట్టుకోకు, అన్నరాలే, వదినరాలే, పెద్దమ్మరాలే, అత్తమ్మ రాలే అని వారి గురించి ఆలోచించకు, బుద్ధిగా చదువుకో అని తన కూతురితో చెప్పేది.

ఇలా అన్ని అందిస్తున్న కూతురు ఒక్కసారి రమకి తెలియకుండా మోహన్‌తో మౌనిక రమ్య దగ్గరకు వెళ్తుంది. రమ్య గర్భవతి ఆమె తన పుట్టింటికి వెళ్ళింది. రమ్య మోహన్‌తో 'బావ మౌనికను చూడాలి, తీసుకొని రావా అని చెప్తుంది. అలాగే తీసుకొని వస్తా అని మోహన్ రమకు తెలియకుండా తీసుకొని వెళ్తాడు. కొడుకు లాగే కూతురు కూడా మారిపోతుందని రమ భయం అందుకే రమ మోహన్‌తో ఎక్కడికి పంపించేదేది కాదు. కాని! మోహన్ తెలియకుండా తీసుకొని వెళ్తాడు.' ఆ విషయం రమకి తెలిసి తన కూతురిని తిట్టలేదు, కొట్టలేదు, తనకు అర్థమయ్యే విధంగా చెప్పింది. ఏ చెడు ఆలోచనలు రాకుండా, చెడు మార్గంలో వెళ్ళకుండా తన కూతుర్ని కాపాడుకుంది. అది కరోన సమయం, రమ కూతురు డిగ్రీ ప్రవేశపరీక్షలకు సిద్ధమైంది. దగ్గరున్న ఊరిలోనే సీటు వచ్చింది. ఆ ఊరు గురించి పూర్తిగా రమకి, తన కూతురికి తెలియదు. ఆ ఊరి గురించి తెలుసుకోవడానికి, కొడుకు సహాయం తీసుకోవడానికి ఫోన్ చేసింది. కానీ.. అతను ఫోన్ లిఫ్ట్ చెయ్యలేదు, రమ తన మరదలి ఫోన్ నుంచి కూడా ఫోన్ చేపించింది. అయినా లాభం లేదు, రమనే కూతురిని తీసుకొని వెళ్ళింది. తన కూతురిని తానే చేరిపించింది. సమస్య వచ్చింది, కొడుకు కూడా సహాయం చెయ్యటం లేదు, అని కుంగిపోకుండా ధైర్యంగా వెళ్ళింది రమ.

ఆ మరుసటి రోజు రమ రెండో ఆడపడుచు (ఐలమ్మ) తన కొడుకు పెళ్ళికి ఎల్లమ్మ పండుగ రేపు చేస్తున్నాం, ఈరోజు రండి వదిన అని ఫోన్ చేశారు. రమ నాకు రావటం కుదరదు, రేపు వస్తాను. ఈ రోజు మౌనికని పంపిస్తాను, అని రమ కూతుర్ని పంపించింది. రమ మరుసటిరోజు వెళ్ళింది. ఆ పండగ చాలా ఘనంగా చేశారు.

రమ, తన కూతురు అక్కడే ఆ రాత్రి ఉండి, డ్యాన్స్ చేసి, పాటలు పాడారు. రమ తన కూతుర్ని అక్కడే ఉంచింది. పెళ్ళి పనులకు సహాయంగా, పెళ్ళి ముందు అంటే రెండు రోజుల ముందు పెళ్ళి కొడుకుకి పసుపు పూస్తున్నారు. ఆ పసుపు వేడుకలు చాలా ఘనంగా చేశారు.



మరుసటిరోజు పెళ్ళి కూతురి ఇంటి వాళ్ళు వచ్చారు. వారికోసం వంటలు చేస్తున్నారు. అప్పుడే రమ వెళ్ళి సహాయం చేస్తూ ఐలమ్మతో ఇలా అంటుంది. అవును వదిన నేను రాత్రి పప్పు చేశాను, అది ఉందా, పాడైందా అని అడిగింది. అది అర్థం చేసుకొని రమ ఆడపడుచు మీకు ఎలా కనిపిస్తున్నాం? పెళ్ళి కూతురి బంధువులకు నిన్నటి, మొన్నటి వంటలు చేసి తినిపించేలా కనిపిస్తున్నామా అని రమ మీద కోపం తెచ్చుకుంది.

రమ లోలోపలే కుమిలిపోయింది. అయిన బాద కనిపించకుండా అందరితో మామూలుగానే కలిసిపోయింది. తర్వాత రోజు రమ కూతురుకి ఆరోగ్యం కొంచెం బాగోలేదు. తనని హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళింది. డాక్టర్ చూసి ఇది కరోన సమయం కాబట్టి నువ్వు ఎక్కడికి వెళ్ళకు అని చెప్పారు.

రమ వాళ్ళ మేడమ్‌కి ఈ విషయం తెలిసి నువ్వు పెళ్ళికి వెళ్ళు రమ మేము చూసుకుంటాము, అని చెప్పింది, కానీ రమకి మనసు ఒప్పుకోలేదు. ఆ పెళ్ళికి వెళ్ళినా మనసు కూతురి మీదనే కొట్టుకుంటుంది. కాబట్టి, నేను వెళ్ళను అని అనుకొని, ఆ మాట వారితో చెప్తుంది. కానీ రమ ఆడపడుచు తనమీద కోపంతోనే పెళ్ళికి రాలేదని అనుకొని వారి కుటుంబ సభ్యులకు కూడా అలానే చెప్పింది.

అందరు అలానే రమని తప్పుపట్టారు. తన కొడుకు ఫోన్‌చేసి, చెల్లి, అమ్మ ఇంక రాలేదు? ఏమైంది అసలు అని అడిగాడు, అసలు అమ్మ ఎక్కడ ఉంది? అని మాట్లాడాడు. అన్నా, నాకు జ్వరం వచ్చింది, లేవలేకపోతున్నాను. అని తను అన్నతో చెప్తుంది మౌనిక. వెంటనే తన అత్తయ్య ఫోన్ తీసుకొని మాట్లాడుతూ ఏమైందమ్మా? అని అడుగుతు జరిగిందంత తెలుసుకుంటుంది.

అలా ఆ పెళ్ళి ఘనంగా జరుగుతుంది



అదేరోజు తన అల్లుడు (రాజు) ఫోన్ చేసి అత్తమ్మ పెళ్ళికిరాలేదు? ఏమైంది? అని అడిగాడు. రమ జరిగిందంత తన అల్లుడికి చెప్తుంది. కానీ వారందరు తప్పుగా అర్థం చేసుకుంటారు. ఆ విషయం తన అల్లుడి భార్యతో చెప్తుంది. రమ బాధని తను అర్థం చేసుకుంటుంది.

రమ తమ్ముడి భార్య గర్భవతి, తనకి ఆరోగ్యం బాగాలేదని, తన దగ్గరికి వచ్చింది. అలా నెల అక్కడే ఉంది. హాస్పిటల్‌కి వెళ్ళింది, డాక్టర్ తన కడుపులో బిడ్డకి గుండెలో చిన్న రంధ్రం ఉంది, ఆ బిడ్డని తియ్యాలి, లేకుంటే పుట్టిన తరువాత బాగు చేపించుకోండి అని చెప్తుంది. అలానే ఉంటే తల్లికి, బిడ్డకి ప్రమాదం కూడా జరుగవచ్చు అని చెప్పగానే రమకి, తన తమ్ముడికి ఒక్కసారిగా ప్రాణం పోయినట్టుగా అనిపించింది. రమ తన తమ్ముడు, చిన్న చెల్లి అక్కడే ఉండి అన్ని చూసుకున్నారు. తమ్ముడికి మొదట కూతురు ఉంది. ఆ పాపని సరస్వతి, మౌనిక ఇద్దరు చూసుకున్నారు.


రమ దగ్గర డబ్బులు లేకున్నా అప్పు అడిగి, చెయ్యవలసినంత సహాయం చేసింది. దసరా రోజు కూడా హాస్పిటల్‌లోనే ఉన్నారు. రమ ఇంటి వద్దే ఉంది. తన కూతురు, చెల్లిని, మరిదిని పంపించింది. అలా కొన్ని రోజులకి రమ మరదలు కోలుకొని ఇంటికి వెళ్ళారు.

దసరా అయిపోయిన తరువాత రమ తన కూతుర్ని హాస్టల్‌కి పంపించింది. కానీ అత్తారింటికి పంపించినట్టుగా ఏడ్చింది, రమ మళ్ళీ ఒంటరిటగా అయిపోయింది. పక్కింటి వారు రమని చూసుకున్నారు.

రమ కూతురి గురించి ఎక్కువగా దిగులుపడేది. సరిగ్గాతినదు, పడుకోదు, ఎప్పుడు మూడీగా ఉంటుందని రమ తన కూతురి గురించి ఆలోచించేది.

రమ కూతురి పుట్టినరోజున హాస్టల్‌కి వెళ్ళింది. కానీ తన కూతురు ముఖంలో తెలియని బాధను చూసి, ఏమైంది? మమ్మి అలా ఉన్నావు అని ప్రశ్నించింది. అప్పుడు తను నేను పరీక్షలో పాస్ కాలేనమ్మ! అని ఏడ్చింది. పర్వలేదు, ఏడవకు మళ్ళీ రాస్తే పాస్ అవుతావు కదా! దిగులు పడకు, అప్పుడే నీకు ఆరోగ్యం కూడా బాగాలేదు అని చెప్పావు కదా! దిగులు పడకు అని ధైర్యాన్నిచ్చింది.

తరువాత తన కూతురు కాలేజీలో డ్యాన్స్ చెయ్యడం, అది న్యూస్‌లో రావడం చూసి చాలా సంతోషించింది. విషయం వాళ్ళ మేడమ్‌కి చెప్పింది, తను కూడా సంతోషించింది.




Mounika Sikoti

కొన్నిరోజులు ఇలానే గడిచిపోయాయి. రమ ఆరోగ్యం కొద్దికొద్దిగా పాడవుతుంది. అయినా అనారోగ్యాన్ని బయటపెట్టకుండా గోళీలు వేసుకుంటు, తనపని తాను చేసుకుంటుంది.

ఒక్కతే ఉంటుంది, తను ఒక్కతే అని తిండి మొత్తం వారి మేడమ్స్ వాళ్ళు చూసుకుంటారు.

ప్రతినెల రెండవ శనివారం రమ హాస్టల్‌కి వెళ్తూండేది. తనతో తన చిన్న చెల్లి (సరస్వతి) కూడా వచ్చింది. ఇలా రెండుసార్లు వచ్చింది. వాళ్ళ ఆటో ఖర్చు కూడా రమనే పెట్టేది. అలా వాళ్ళు కూడా కొద్దిరోజులకు రాలేదు, మళ్ళీ రమ ఒక్కతే వచ్చి వెళ్ళేది. ఇలానే రోజులు గడిచాయి. రమ తన కూతుర్ని చూడడానికి వెళ్ళింది. తన కూతుర్ని చూడగానే వచ్చిన బాధని మరిచిపోతుంది రమ, కానీ ఆరోజు తన కూతురు బాధగా ఉండడం చూసి తను అడిగింది, ఏమైంది నీకు? దిగులుగా కనిపిస్తున్నావు? చెప్పు అని అడిగింది.

రమ కూతురు ఏడుస్తూ అమ్మా! నాకు అన్నని చూడాలనిపిస్తుంది కానీ! వాడు రావడం లేదు. ఐదు నిమిషాలు వచ్చి వెళ్ళు అని అడిగాను, కానీ రాలేదు. అంటు చాలా ఏడ్చింది. అది చూసిన రమకు ఏం చెయ్యాలో అర్థం కాలేదు, కానీ కూతురికి మాత్రం ఎప్పుడు చెప్పినట్టే, వాడి గురించి తెలుసుకదా! ఆలోచించకు నీ కాళ్ళమీద నువ్వు నిలబడు, అప్పుడే వాడు నీ దగ్గరికి వస్తాడు, అని అర్థం అయ్యేలా చెప్పింది. అప్పుడే అదంత గమనించిన రమ కూతురి స్నేహితులు నువ్వు బాధపడి సంతోషంగా వచ్చిన అమ్మని కూడా బాధ పెడుతున్నావు, ఏడవకు తిని, అమ్మతో సంతోషంగా మాట్లాడి పంపించు, అని చెప్పి వెళ్ళిపోయారు.

రమ తన చేతితోనే కూతురికి గోరుముద్దలు పెట్టి, అర్థమయ్యేలా మళ్ళీ ఏం చెయ్యాలో, ఏం చెయ్యద్దో, దేని గురించి ఆలోచించాలో, ఆలోచించకూడదో అన్నీ చెప్పి వెళ్ళింది.

రమ కూతురు కూడా, వాళ్ళ అన్నయ్య కుటుంబం గురించి ఆలోచించకుండా, చదవడంపై, డ్యాన్స్‌పై దృష్టి పెట్టింది. ఒకసారి రమ కూతురు ఫోన్ చేసి అమ్మా! మా మేడమ్స్ టూర్‌కి తీసుకొని వెళ్తున్నారు, వెళ్ళాలా? వద్దా! అని అడిగింది. రమ, వెళ్ళు డబ్బులు కావాలంటే అడుగు పంపిస్తా అని చెప్తుంది. టూర్ వెళ్ళి వచ్చిన తరువాత రమ కూతురు ఇంటికి వచ్చింది, అక్కడ జరిగిందంత తల్లితో చెప్తుంది. అక్కడ ఎలా గడిపిందో చెప్తుంటే మౌనిక మాటల్లో కనిపించింది. అది చూసిన రమ మనసు కూడా సంతోషంతో నిండిపోయింది.

రమ తన కూతురి దగ్గర ఏముందో, ఏంలేదో తానే తెలుసుకొని సర్‌ప్రైజ్‌గా ఇస్తుంది. తల్లిగా, స్నేహితురాలిగా కూతురి సంతోషాన్ని, బాధని తెలుసుకుంటుంది. కానీ! తనకు వచ్చిన బాధని మాత్రం ఎవరితో చెప్పుకోదు.

రమ పని చేసే పంతులు, మేడమ్, వాళ్ళు కూడా రమని అర్థం చేసుకోకుండా చాలా సమయం తమ వద్దే ఉంచుకునేవారు. ఇంటికి సాయంత్రం వచ్చేది. రోజురోజుకి పని ఎక్కువ పెడుతున్నారే తప్ప తక్కువ చెయ్యడం లేదు. అయినా తన బాధని దాచుకొని పని చేస్తుంది.

తనకి వచ్చిన డబ్బులతో తాకట్టు పెట్టిన కమ్మలను తీసుకుంది. కొన్ని రోజుల తరువాత దసరా పండగకి రమ కొడుకు, కోడలు ఇంటికి వచ్చారు. వారితో కలిసి సంతోషంగా పండగని జరుపుకున్నారు.



అలా రోజులు గడిచాయి, ఒకసారి ఇంటి పేపర్ల మీద మళ్ళీ రమకి, కొడుకుకి చాలా గొడవలు జరిగాయి. కొడుకుని నమ్మేది కాదు, ఏ కష్టం వచ్చినా భయపడకుండా కష్టపడి డబ్బులు సంపాదించుకుంది. ఇతరుల దగ్గర డబ్బులు తీసుకొని, వారికి సరైన సమయంలో ఇచ్చేది. కూతుర్ని అందరిలో కొత్తగా చూడాలని అన్నీ కొని పెడుతుంటుంది రమ.

రమ కూతురితో, 'నీకు ఏది కావాలన్నా నాకు అడుగు, బాధ పడకు, నేను ఉన్నన్ని రోజులు కష్టపడ్త. నేను ఉన్నది నీకోసమే, నీకు చేయకపోతే నేనెవరికి చేస్తాను. కాలేజీలో ఏ టూర్‌కి పోయినా సరే! డబ్బులు అడుగు పంపిస్తా, అమ్మ దగ్గర డబ్బులు లేవు, ఏమంటుందో, అని దిగులు పడక, సరేనా' అని చెప్తుంది. కొన్ని రోజులకు రమకి మనవరాలు పుట్టింది.



Mounika Sikoti



Mounika Sikoti

రమకి తన కొడుకు నుండి 12 గంటలకు ఫోన్ వచ్చింది. ఏమైంది, ఇది ఎప్పుడు లేనిది వీడు ఫోన్ చేస్తున్నాడు, అది ఈ సమయంలో అని ఫోన్ లిఫ్ట్ చేసి అడిగింది. ఈ సమయంలో ఫోన్ చేశావు అని కంగారుపడింది. అప్పుడు భిక్కనూర్ అండల్ అత్తమ్మ, చిన్న కొడుకు 'దన్ను' చనిపోయాడు. రేపు రామ్మ! అని చెప్పి పెట్టేస్తాడు. ఏమైంది? అసలు ఉన్నట్టుండి, అతను చనిపోవడం, ఏమైందో అని ఆలోచించి, ఉదయం రమ పెద్ద కోడలికి ఫోన్‌చేసి విషయం తెలుసుకుంది. ఇంట్లో బాధకి అతను విషంతాగి ఆత్మహత్య చేసుకున్నాడు అని చెప్పింది.

ఒకసారి రమకి తన కొడుకు గుర్తుకువచ్చాడు. ఇల్లుగురించి, వాడితో పెద్ద గొడవ అయ్యింది. వాడికి ఏదైనా సమస్య ఉన్నప్పుడు నేను ఆదుకోకపోతే? వాడు కూడా ఇలా చేస్తే! అని కంగారుపడి అప్పటినుండి  కొడుకుతో మంచిగా ఉంటుంది. అతను కూడా రమని, చెల్లిని బాగా చూసుకుంటున్నాడు.

అదే సంవత్సరంలో రమ కొడుకుకి పుట్టిన కూతురి మొదటి పుట్టినరోజుకి అందరు కలిసి బట్టలు కొనుక్కొని పెద్దగా ఆ పుట్టిన రోజు వేడుకని చేసుకున్నారు.

అందరు కుటుంబ సభ్యులు కూడా వచ్చారు. మళ్ళీ రమ, తన కొడుకు, కోడలు, కూతురు, మనుమడు, మనుమరాలు అందరు కలిసిపోయారు.



రమ తన ఆడపడుచుల దృష్టిలో గయ్యాళి, కొడుకుని, కోడలిని ఇంట్లోనుంచి పంపించింది, అని అనుకునేవారు. ఇప్పుడు వారికి కూడా తెలిసింది, రమ అంటే ఏంటో రమ తన ఆడపడుచు, కొడుకు, కోడలు విడిపోతే వారిని కలిపింది. రమ అల్లుడి భార్యకి నచ్చజెప్పి, 'నేను నీకంటే ఎక్కువ కష్టాలు పడ్డాను, అందరికి నచ్చినట్టుగా ఉంటు, వండి పెడుతూ ఎన్నో పనులు చేసాను.

నన్ను ఏదో ఒకటి అనేవారు. మీ అత్త, మా అత్తకి నా మీద లేనిపోనివి చెప్పి నా భర్తతో కొట్టించేవారు. చిన్నత్త కూడా అలానే చేసింది. ఏదో విషయంలో నన్ను రోకలిబండతో కూడా కొట్టారు. అయినా బాధని భరించాను.

ఇప్పటి పిల్లలు ఒక్క మాట కూడ పడడం లేదు, నాకు తెలుసు, కానీ మీ అత్త మాటలు పట్టించుకోకు' అని అల్లుడిని, కూతుర్ని కలిపింది.

ఇలా రమ పుట్టింట్లో బాధని, అత్తారింట్లో బాధని భరించింది. ఎన్ని మాటలు అత్తారింట్లో వాళ్ళు మాట్లాడినా పట్టించుకోలేదు. భర్త కూడా ఎంత కొట్టినా అతను చనిపోయేవరకు సేవలు చేసింది. కొడుకు తనకు ఇష్టం లేని పెళ్ళి చేసుకున్నా ఒప్పుకుంది. కొడుకు కొట్టినా పడింది. ఆడపడుచులు మాటలు అన్నా పడింది. తనకు సహాయం చేసిన పంతులు వాళ్ళు కూడా ఎన్ని పనులు చెప్పినా తనకు ఓపిక లేకున్నా, కూతురి బాగుకోసం కష్టపడింది. పుట్టింటి వారికి ఎన్ని సేవలు చేసినా వారితో కూడా మాటలు పడింది. ఇలా చాలా కష్టాలను అనుభవించింది రమ.

రమలాంటి బాధలు చాలా మందికి ఉంటాయి. కానీ, వారు ధైర్యంగా ముందుకు అడుగువెయ్యరు. భర్త కొట్టాడని, అత్త ఏదో అన్నది అని ఇప్పటివాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆడపడుచులు ఏదో అంటున్నారని, వారి మాటలు నమ్మి భర్త, వాళ్ళని తిడుతున్నారని విడాకులు ఇస్తున్నారు.

పెద్దక్క కథ ప్రతి ఒక్కరికి ఆదర్శం. పెద్దక్క (రమ) జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, ఓంటరిగా పోరాడి, ఎదుటివారికి సహాయం చేస్తూ, ఏనాడు బాధలతో కృంగిపోకుండా, తనకుతాను ధైర్యం చెప్పుకుంటూ తల్లిగారింటిలో, అత్తగారింటిలో అందరితో కలివిడిగా కలిగి ఎవరి మనసు నొచ్చుకోకుండా, ఒంటరిగానే ప్రయాణం చేసింది. తన జీవిత ప్రయాణంలో భర్త చనిపోయిన కష్టాన్ని ఒంటరిగా భరిస్తూ, పిల్లల్ని పెంచి పెద్ద చేసింది. ఇంక తన సగజీవిత ప్రయాణంలో ఎలాంటి కష్టాల్ని రాకుండ తన పిల్లలు తనను అర్థం చేసుకొని ఒక మహరాణజలా చూసుకోవాలని, తాను పడ్డ కష్టానికి ఫలితం తన పిల్లలు తెచ్చే మంచి పేరు వల్ల రావలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
మౌనిక

❖ ❖ ❖

పేద్దక్క

Mounika Sikoti

Mounika Sikoti

Mounika Sikoti

Mounika Sikoti

Mounika Sikoti

## About the Author



Sikoti Mounika is from Sai Nagar-3, Nizamabad. She finished her schooling from G.H.S.AR.P Camp and intermediate from TSWRJC, Tadkol. She is currently pursuing MPC III year at TSWRDC, Nizamabad. She is a classical dancer and enjoys story writing and reading. The work *Peddakka* is a life story of Mounika's mother, Sikoti Rama who remains as an inspiration for Mounika's work. The story showcases life of Rama, a struggling mother, sister and a wife who sacrifices so much for her family. Mounika, the author of the work dwells into the ideas of marriage, family and relationships and show her readers how the protagonist faces many challenges with a courageous heart.

SCHOOL OF
EMERGING WRITERS
www.schoolofemergingwriters.com